
ఆంధ్రజ్యోతి
ఉష్ణోగ్రత గురువారం గరిష్ఠం : 30.0 కనిష్ఠం : 22.0
ANDHRAJYOTHY
5



శ్రీ సత్యసాయి
జిల్లా వార్తలు
శుక్రవారం 22 ఆగస్టు 2025

వైసీపీ ప్రభుత్వం నాటి అక్రమ కేసు కొట్టివేత

ప్రభుత్వ విప్ కాలవ సహా 20 మంది టీడీపీ నేతలకు ఊరట



అనంతపురం కోర్టు వద్ద ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు, నాయకులు

మెయిన్‌లో

ఈ ప్రమోషన్ మాకొద్దు

- జూనియర్ అసిస్టెంట్ల గగ్గోలు
- మరో ఉద్యోగోన్నతి ఆలస్యమవుతుందనే..
- గ్రేడ్-3 కార్యదర్శులుగా ప్రమోషన్లకు కౌన్సెలింగ్ ప్రారంభం

7

రైళ్ల రద్దు

7



హంద్రీనీవా కాలువలో ప్రవహిస్తున్న కృష్ణాజలాలు

కరువుతీరా.. కృష్ణమ్మ..

ప్రభుత్వ ముందుచూపుతో జలకళ

- హంద్రీనీవా కాలువ ఆధునికీకరణతో సాఫీగా నీటి ప్రవాహం
- 45 రోజుల్లో చెరువులు నింపే ప్రణాళిక

పుట్టపర్తి, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా వరప్రదాయినిగా భావిస్తున్న హంద్రీనీవా సుజల స్రవంతి కాలువలో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. జిల్లాలో చెరువులు, రిజర్వాయర్లకు జలకళ తీసుకొస్తోంది. పుంగనూరు ఉపకాలువలో కుప్పం వైపు పరుగులిడుతోంది. జిల్లాను ఈసారి జలాలు ముందస్తుగానే పలకరించాయి. రిజర్వాయర్లు, చెరువులు నిండుకుంటున్నాయి. దీంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. గతనెల 17న నద్యాల జిల్లా మల్యాల పంప్‌హౌస్ వద్ద సీఎం చంద్రబాబు హంద్రీనీవా కాలువకు నీటిని లాంఛనంగా విడుదల చేసిన సంగతి తెలిసిందే. తాజాగా జీడిపల్లి రిజర్వాయర్ నుంచి రెండో దశ కాలువకు నీటి విడుదలతో ఎన్నడూలేనివిధంగా ఈసారి జిల్లాలో (మిగతా 6లో...)

నియోజకవర్గంలో ప్రతి ఎకరానికీ నీరిస్తాం

- ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి
- మారాల రిజర్వాయర్‌కు నీటి విడుదల

(6లో...)

ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

- రాజకీయ పార్టీలకు కలెక్టర్ టీఎస్ చేతన్ సూచన



రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్

పుట్టపర్తి టౌన్, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): తప్పులులేని ఓటరు జాబితా తయారీకి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ టీఎస్ చేతన్ కోరారు. కలెక్టరేట్‌లో గురువారం ఎన్నికల అధికారులతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. తప్పులులేని ఓటరు జాబితాతోనే పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగుతుందన్నారు. ఆ దిశగా అన్ని పార్టీల సూచనలు ఇవ్వాలని కోరారు. ఓటరు జాబితాలో తప్పులను గుర్తించి, రాబోవు సమావేశంలోగా పరిష్కరించాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, పోలింగ్ కేంద్రాల ప్రతిపాదనలు, హేతుబద్ధీకరణ తదితరాలపై సమగ్ర చర్యలకు ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. ఆ దిశగా సూచనలు ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్వో సూర్యనారాయణరెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ జాకీర్ హుస్సేన్, టీడీపీ ప్రతినిధి సామకోటి ఆదినారాయణ, బీజేపీ నుంచి హరికృష్ణ, కల్యాణ్‌కుమార్, బీఎస్పీ నుంచి సుబ్బరాయుడు, కాంగ్రెస్ భరణి, జనసేన అబ్దుల్లా, వైసీపీ వెంకట్, రవినాయక్ పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోండి: కలెక్టర్

కేంద్ర ప్రభుత్వ గ్రామీణ మంత్రిత్వశాఖ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత శిక్షణ తీసుకుని, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని జిల్లాలోని నిరుద్యోగ యువతీయువకులకు కలెక్టర్ టీఎస్ చేతన్ సూచించారు. మండలంలోని బ్రాహ్మణపల్లిలో గ్రామీణ మంత్రిత్వశాఖ సహకారంతో కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థలను కలెక్టర్ గురువారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. యువతీయువకులకు పలు విభాగాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తారన్నారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో కెనరా బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, ఎల్‌డీఎం రమణకుమార్, పరిశ్రమల శాఖ జీఎం నాగరాజు పాల్గొన్నారు.

డెమూ రైలు వేళలను మారిస్తేనే మంచిది 6లో..

పంటల బీమాపై అనాసక్తి

6

కూలి చేసి.. ఖాళీ కడుపులు..!

- ఉపాధి కూలీల వేతన వెతలు
- నెలలుగా అందక ఇబ్బందులు
- పండుగ పూటైనా అందేనా అని సందేహాలు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



నల్లచెరువు వద్ద ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

నల్లచెరువు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కష్టం చేసి కూలి డబ్బుల కోసం నెలల తరబడి వేచి చూడాల్సి వస్తోంది ఉపాధి హామీ పథకం కూలీలు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేసిన కూలీలకు 12 వారాలుగా బిల్లులు అందలేదు. మండలంలోనే రూ.2.19 కోట్ల మేర బిల్లులు పెండింగ్ ఉన్నట్లు తెలుస్తోంది. వినాయక చవితి దగ్గర పడుతున్న నేపథ్యంలో ఇప్పుడైనా బిల్లులు అందుతాయో, లేవోనని కూలీలు ఆవేదన చెందుతున్నారు. ఈ పథకం కింద చేపట్టిన వివిధ పనులు, ఉద్యాన పంటల బిల్లులు కూడా నెలలుగా పెండింగ్ పడ్డాయి. దీంతో వారికి కూడా ఎదురుచూపులు తప్పలేదు.



పూర్తయిన గోకులం షెడ్డు

పేరుకుపోయిన బకాయిలు

మండలంలో ఉపాధి పనులు ముమ్మురంగా సాగుతున్నాయి. 13 పంచాయతీల్లో రోజూ మూడువేల మందికిపైగా కూలీలు పనులకు వెళ్తున్నారు. 5,462 జాబ్‌కార్డులు ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి కూలీల సొమ్ము పడలేదు. ఇప్పటివరకు దాదాపు రూ.2.19 కోట్ల బకాయిలున్నట్లు అధికారిక లెక్కలు చెబుతున్నాయి. ఉపాధి పథకంలో మెటీరియల్ కేటగిరీలో గ్రామాల్లో సీసీ రోడ్లు, గోకులం షెడ్లు, పశువుల తాగునీటి తొట్టెలు తదితర పనులు పూర్తయి నెలలు గడుస్తున్నాయి. రూ.1.34 కోట్ల బిల్లులు రావాల్సి ఉంది. ఉపాధి పథకం పర్యవేక్షకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, టెక్నికల్ అసిస్టెంట్లు నిత్యం కూలీలతో ఉంటూ, క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా నాలుగు నెలలుగా వేతనాలు అందలేదు. దీంతో వారు ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యాన పంటలు సాగుచేసిన దాదాపు 50 మంది రైతులకు ప్రతి నెలా రెండు ఎకరాలకు రూ.2,400 చొప్పున బిల్లులు రావాల్సిఉంది. ఏడు నెలలుగా హార్టికల్చర్ రైతులకు కూడా రూ.10నుంచి 15లక్షల బకాయిలు జమకావాల్సి ఉంది. పైసాకూడా రైతుల ఖాతాలో పడలేదు. మండలవ్యాప్తంగా గోకులం షెడ్లు 20, గొర్రెలకు సంబంధించినవి 8 షెడ్లు నిర్మించారు. ఆరునెలలు కావస్తున్నా, నేటికీ రైతుల ఖాతాల్లో నిధులు జమకాకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. పశువుల దాహార్తిని తీర్చడానికి 55 నీటి తొట్టెలు నిర్మించి, నాలుగునెలలు అవుతున్నా, బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నారు.

బిల్లులు అందలేదు



రోజంతా కష్టపడి పనిచేస్తే రూ.250 కూలి వస్తుంది. ఆ డబ్బులు కూడా 12వారాలుగా అందలేదు. అధికారులను అడిగితే సరైన సమాధానం లేదు. నెలల తరబడి కూలి డబ్బులు చెల్లించకపోతే కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలి? వ్యవసాయ పనులు సరిగా లేక, వలస వెళ్లలేక ఉపాధి పనులనే నమ్ముకున్నాం. బిల్లులు అదిగో.. ఇదిగో.. అంటూ కాలయాపన చేయడం సరికాదు.

\- సురేంద్ర, రాట్నాలపల్లి

అప్పులతో నెట్టుకొస్తున్నాం



క్రమం తప్పకుండా ఉపాధి పనులకు వెళ్తున్నాం. నెలలుగా బిల్లులు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. అప్పులు చేసి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నాం. పండుగ రోజు కూడా పస్తులుండాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి కూలీ సొమ్ము జమ చేయాలి.

\-అంజినమ్మ, నల్లచెరువు

బిల్లుల పెండింగ్ వాస్తవమే



ఉపాధి కూలీలకు మూడు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉన్న మాట వాస్తవమే. నెలాఖరులోపు డబ్బులు జమవుయని ఉన్నతాధికారులు తెలిపారు.

\- మంజునాథ్, ఏపీఓ

ఎరువు.. పట్టించుకునేవారు కరువు..!

- సరఫరాపై కొరవడిన పర్యవేక్షణ
- శ్రీసత్యసాయి జిల్లా వ్యవసాయ యంత్రాంగం ఇష్టారాజ్యం
- ఆరు నెలల క్రితం ర్యాక్ ఆఫీసర్ల నియామకం
- అటువైపు కన్నెత్తిచూడని అధికారులు
- ఎరువుల కేటాయింపులపైనా సందేహాలు
- కర్ణాటకకు యూరియా తరలిస్తున్నారన్న ఆరోపణలు



ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ వద్ద శ్రీసత్యసాయి జిల్లా ర్యాక్ అధికారుల పర్యవేక్షణలేని దృశ్యం

అనంతపురం అర్బన్/పుట్టపర్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): శ్రీసత్యసాయి జిల్లాలో ఎరువుల సరఫరాపై పర్యవేక్షణ కొరవడింది. ఉమ్మడి జిల్లాకు ఈ ఏడాది జనవరి దాకా అనంతపురం వ్యవసాయ అధికారులే ర్యాక్ ఆఫీసర్‌గా వ్యవహరించేవారు. ఫిబ్రవరి నుంచి శ్రీసత్యసాయి జిల్లాకు ప్రత్యేకంగా ఒక ఏడీఏను ర్యాక్ ఆఫీసర్‌గా, ఏఓను అసిస్టెంట్ ర్యాక్ ఆఫీసర్‌గా నియమించారు. ఇద్దరు అధికారులను నియమించినా.. వారు పట్టనట్లు వ్యహరిస్తున్నట్లు సమాచారం. శ్రీసత్యసాయి జిల్లాలో పనిచేసే ఓ అధికారి అంతా తానై ఎరువుల కేటాయింపుల వ్యవహారాన్ని నడిపిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.

పర్యవేక్షణ గాలికి..!


శ్రీసత్యసాయి జిల్లాలో ఎరువుల సరఫరాపై వ్యవసాయ, ఏపీ మార్క్‌ఫెడ్ అధికారులు కనెత్తి చూడటం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. అనంత జిల్లాకులోని హోల్ సేల్, ఏపీ మార్క్‌ఫెడ్, రిటైల్ డీలర్లకు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కేటాయింపు ఉత్తర్వుల మేరకు ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ వద్ద నుంచి రైలు వ్యాగిన్‌ల ద్వారా వచ్చిన ఎరువులను సరఫరా చేస్తున్నారు. శ్రీసత్యసాయి జిల్లాలో అందుకు విరుద్ధంగా వ్యవహారం జరుగుతున్నట్లు సమాచారం. జిల్లాలో పనిచేసే ఓ అధికారి అంతా తానై ఎరువుల కేటాయింపులు చేస్తూ చక్రం తిప్పుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందుకే శ్రీసత్యసాయి జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయ వర్గాలు ఎరువుల కేటాయింపు వివరాలు బయటకు రాకుండా తొక్కిపెడుతున్నట్లు ఆరోపణలున్నాయి. ఈ ఏడాది జనవరి వరకు ఉమ్మడి జిల్లా ఎరువుల ర్యాక్ పర్యవేక్షణ బాధ్యతలు అనంత ఏడీఏ నిర్వర్తించేవారు. 'యూరియా' దోపిడీ శీర్షికన ఈ ఏడాది ఫిబ్రవరిలో శ్రీసత్యసాయి జిల్లాలో డోపిడీ తీరుపై 'ఆంధ్రజ్యోతి' కథనాన్ని ప్రచురించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో స్పందించిన ఆ జిల్లా యంత్రాంగం ధర్మవరం ఏడీఏని రేకు ఆఫీసర్‌గా, ఏఓను అసిస్టెంట్ రేకు ఆఫీసర్‌గా నియమించింది. శ్రీసత్యసాయి జిల్లాకు కేటాయింపుల మేరకు... వ్యాగిన్‌లో ఎరువుల ర్యాక్‌లకు వచ్చిన సమయంలో సంబంధిత ర్యాక్ ఆఫీసర్ ప్రసన్నాయపల్లి రైల్వేస్టేషన్ వద్ద నుంచి ఎరువుల సరఫరాను పర్యవేక్షించాల్సి ఉంది. అప్పటి నుంచి వ్యాగిన్‌లో ఎరువుల ర్యాక్ వచ్చిన సమయంలో ఏ ఒక్క రోజు ర్యాక్ ఆఫీసర్ హాజరుకాలేదని సమాచారం. శ్రీసత్యసాయి జిల్లా ఏపీ మార్క్‌ఫెడ్ అధికారులు ఎరువుల సరఫరాపై పర్యవేక్షించిన దాఖలాలు లేవన్న వాదనలు వినిపిస్తున్నాయి.

ఎరువులు ఎక్కడికి వెళ్తున్నాయి..?

శ్రీసత్యసాయి జిల్లాకి సరఫరా చేసిన ఎరువులు ఎక్కడికి వెళ్తున్నాయో అర్థంకాని పరిస్థితి నెలకొంది. ఓ హోల్ సేల్ డీలర్‌కు అత్యధికంగా యూరియా, డీఏపీ, ఇతర రకాల ఎరువులు కేటాయిస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో సొసైటీలు, ఆర్ఎస్‌కేలు, రిటైల్ డీలర్లకు తక్కువగా ఇస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ఉమ్మడి జిల్లాలో యూరియాకు డిమాండ్ పెరిగింది. యూరియా బస్తా (45 కేజీలు) ఎమ్మార్పీ రూ.267. శ్రీసత్యసాయి జిల్లాకు కేటాయించిన యూరియాను కర్ణాటకకు తరలించి జేబులు నింపుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. యూరియా బస్తా రూ.500కి కర్ణాటక హోల్ సేల్ డీలర్లకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలున్నాయి. ఈ కారణంతోనే శ్రీసత్యసాయి జిల్లాలో యూరియా కొరత ఎక్కువైనట్లు తెలిసింది. ఈ పరిస్థితుల్లో యూరియా కొరతతో రైతులు ఇక్కట్లకు గురవుతున్నారు. బస్తా యూరియా రూ.380 నుంచి రూ.400కి విక్రయిస్తున్నట్లు సమాచారం. అధిక ధరలకు పలు ప్రాంతాల్లో యూరియా విక్రయాలు జరుపుతుండటంతో రైతులపై అదనపు భారం పడుతోంది. శ్రీ సత్యసాయి జిల్లాలో యూరియా కొరత కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నా.. పలు ప్రాంతాల్లో ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నా.. వ్యవసాయ ఉన్నతాధికారులు స్పందించకపోవడంలో అంతర్యమేమిటో అర్థం కావడంలేదు. ఈ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తే తప్ప... సమస్య కొలిక్కి వచ్చే పరిస్థితి లేదన్న వాదనలున్నాయి.

పింఛన్ దందాలో వైసీపీ దళారీలు..!

- దివ్యాంగ పింఛన్ల రీ వెరిఫికేషన్‌లో మాయలు
- వేలు వసూలు చేసి.. అనర్హులకు కోరినంత వైకల్య శాతం నమోదు
- అర్హులకు అన్యాయం
- అధికారుల వద్దకు బాధితుల క్యూ



కార్యాలయానికి వచ్చిన దివ్యాంగులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ

ధర్మవరంరూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ హయాంలో ప్రభుత్వ పథకాలకు అర్హత కాకుండా ఆ పార్టీ నాయకుల సిఫార్సే ప్రామాణికంగా వర్తింపజేశారన్నది బహిరంగ రహస్యమే. దివ్యాంగ పింఛన్లలో అప్పటి నాయకుల మాయలకు అంతేలేదు. పరుగెత్తే వారికి కూడా కాలు లేదంటూ పింఛన్ ఇప్పించారు. వైద్యులు కాసులు పుచ్చుకుని, వైసీపీ నాయకులు చెప్పిన దానికి తలూపారన్న ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక అనర్హ పింఛన్లు తొలగించే ప్రక్రియ చేపట్టింది. వైకల్య సర్టిఫికెట్ల పునఃపరిశీలనకు ఆదేశించింది. దీంతో మళ్లీ వైసీపీ దళారీలు రంగప్రవేశం చేశారు. తమకు అప్పట్లో పరిచయమున్న వైద్యులతో మంతనాలు సాగించారు. అనంతపురం సర్వజనాస్పత్రి కేంద్రంగా వసూళ్లకు తెరలేపారు. అనర్హుల నుంచి రూ.20 వేల నుంచి రూ.30 వేల చొప్పున వసూలు చేసి, అందులో కొంత డాక్టర్లకు మెట్టజెప్పి, లేని వైకల్య శాతాన్ని వేయించారు. అలా.. అనర్హుల పింఛన్లు తొలగించకుండా కాపాడారు. అదే సమయంలో కాసులిచ్చుకోలేని అర్హులకు వైకల్య శాతం తక్కువగా నమోదు చేయడంతో పింఛన్ కోల్పోవాల్సి వస్తోందని బాధితులు వాపోతున్నారు.

వస్తుందో.. రాదో..?

దివ్యాంగులకు పింఛన్ టెన్షన్ పట్టుకుంది. నాలుగైదు రోజులుగా పింఛన్ల నిలుపుదలపై అధికారులు నోటీసులు జారీ చేస్తుండటంతో లబ్ధిదారుల్లో ఆందోళన నెలకొంది. నోటీసులు అందుకున్న వారు ఇకపై తమకు పింఛన్ వస్తుందో.. రాదోనని దిగులు చెందుతున్నారు. కొంతమంది దళారుల ద్వారా వేల రూపాయలు చెల్లించి, అనర్హులు సదరం సర్టిఫికెట్లు పొంది పింఛన్ తీసుకుంటుంటే.. అన్ని అర్హతలు ఉన్న తమకు ఎందుకు నోటీసులు జారీ చేశారని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. అనర్హులు దివ్యాంగ పింఛన్ పొందుతున్నారని ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్లు పునఃపరీశీలన చేయించింది. ఈ పరిశీలనలో వైద్యులు పూర్తిగా పరీక్షలు చేయకనే పంపించారనీ, వారికి నచ్చిన విధంగా వైకల్య శాతాన్ని నమోదుచేసి ఏళ్లుగా వస్తున్న పింఛన్లు తొలగించేలా చేశారని లబ్ధిదారులు మండిపడుతున్నారు. నోటీసులు అందుకున్న వారు ఎంపీడీఓ కార్యాలయానికి క్యూ కడుతున్నారు.

300 మందికి నోటీసులు

మండలవ్యాప్తంగా 300మంది దివ్యాంగులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. వారు ఎంపీడీఓ కార్యాలయానికి తరలివచ్చారు. మళ్లీ రీవెరిఫికేషన్ చేయించుకోవాలనీ, అందుకు సంబంధించి దరఖాస్తులు ఆయా గ్రామ సచివాలయాల్లో అందించాలని అధికారులు తెలుపుతున్నారు. రీవెరిఫికేషన్‌లో సర్టిఫికెట్ వస్తే తిరిగి పింఛన్ పొందవచ్చని చెబుతున్నారు.

అర్హత ఉన్న వారు ఆందోళన చెందవద్దు

అర్హత ఉన్న దివ్యాంగులు పింఛన్లపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నోటీసులు తీసుకున్న దివ్యాంగులు ఎంపీడీఓ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదు. ఆయా గ్రామ సచివాలయాల్లోనే దరఖాస్తులు అందజేయాలి. త్వరలోనే పింఛన్ల రీవెరిఫికేషన్ చేయించి, అర్హులకు న్యాయం చేస్తాం.

\- సాయిమనోహర్, ఎంపీడీఓ, ధర్మవరం

అంధురాలినైనా పింఛన్ తొలగించారు



నాకు చిన్నప్పట్నుంచి కళ్లు కనిపించవు. ఇతరుల సాయం ఉంటే తప్ప.. అడుగు ముందుకు వేయలేను. నాకు ఎవరూలేరు. పింఛన్ కోసం రీవెరిఫికేషన్ చేయించుకున్నా. డాక్టరుకు అంతా చెప్పినా.. నాకు పింఛన్ రాలేదు. సచివాలయ సిబ్బంది నోటీసులు ఇచ్చారు. పింఛన్ రాకపోతే పూటగడవడం కష్టం. దయచేసి పింఛన్ అందేలా చేయాలి.

\- అక్కమ్మ, దివ్యాంగురాలు, ఏలుకుంట్ల, ధర్మవరం మండలం

రూ.70 పింఛన్ నుంచి తీసుకుంటున్నా



పుట్టినప్పటి నుంచి మరగుజ్జుగా ఉన్నా. పింఛన్ సొమ్ము రూ.70 ఉన్నప్పట్నుంచీ తీసుకుంటున్నా. నా వయసు 65 ఏళ్లు దాటింది. ఇప్పుడు పింఛన్ నిలుపుదల నోటీసులు ఇచ్చారు. డాక్టర్ వద్ద రీవెరిఫికేషన్ చేయించుకున్నా. పింఛన్ ఎందుకు తొలగించారో అర్థం కావట్లేదు. అధికారులు పింఛన్ వచ్చేలా చూడాలి.

\- బాలగొండ మల్లన్న, వసంతపురం, ధర్మవరం మండలం

మారిస్తేనే మంచిది!

డెమూ రైలు వేళలపై ప్రయాణికులు

బెంగళూరు డెమూకు పెరుగుతున్న డిమాండ్

టైమింగ్ మార్పునకు ప్రజాప్రతినిధుల ప్రయత్నం



సీటు దొరుకుతుందో.. లేదో.. అని రైలు ఎక్కుతున్న ప్రయాణికులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రం నుంచి బెంగళూరుకు రాకపోకలు సాగిస్తున్న డెమూ రైలుకు రోజు రోజుకు డిమాండ్ పెరుగుతోంది. తొలుత బెంగళూరు నుంచి పుట్టపర్తి వరకు మాత్రమే ఈ రైలు రాకపోకలు సాగించేది. అయితే స్థానిక ప్రజాప్రతినిధుల పోరాటంతో అనంతపురం వరకు వచ్చింది. రైలు (66559 - 66560) బెంగళూరులో ఉదయం 8.35 గంటలకు బయల్దేరి మధ్యాహ్నం 1.55 గంటలకు అనంతపురం చేరుతోంది. ఇక్కడి నుంచి 2.10 గంటలకు బయల్దేరి రాత్రి 7.50 గంటలకు బెంగళూరు చేరుతోంది. ఈ రైలు విద్యార్థులు, ఉద్యోగులకు అనుకూలంగా నడపలేకపోతున్నామనే బాధ స్థానిక ప్రజా ప్రతినిధుల నుంచి వ్యక్తం అవుతోంది. రైలు వేళల్లో మార్పుల కోసం ఉద్యోగ సంఘాల నాయకులు, ఇతర ప్రజలు పెద్ద ఎత్తున స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత రైల్వే అధికారులకు అనేకసార్లు వినతి పత్రాలు అందజేశారు. ఈక్రమంలోనే ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ అవకాశం దొరికినప్పుడల్లా కేంద్ర మంత్రులతో పాటు జీఎం, డీఆర్ఎం స్థాయి అధికారులకు సమస్య వివరిస్తున్నారు.

నీళ్లే సమస్య

అనంతపురం రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభం కావాలంటే డెమూకు సరిపడేలా నీటిని నింపడానికి కావాల్సిన సౌకర్యాలు లేకపోవడం ప్రధాన సమస్యగా చెబుతున్నారు. అయితే తాత్కాలికంగా అందుబాటులో ఉన్న స్టేషన్లలో నీటిని నింపి అందరికి ఆమోదయోగ్యంగా డెమూను ఉదయం పూట అనంతపురం నుంచి ప్రారంభించడానికి అవకాశం ఉంది. బెంగళూరు నుంచి వచ్చే సమయంలో ధర్మవరంలో నీటిని నింపడానికి అవకాశం ఉంది. ఒక వేళ అక్కడ ఇబ్బందులు ఉన్నాయనుకుంటే మరో 20 కిలోమీటర్లు రైలును కల్లూరు వరకు పొడగిస్తే అక్కడ నీటిని నింపుకొనే వెసులుబాటు ఉంది. ఉదయం 8.35కి అనంతపురం స్టేషన్ నుంచి రైలు బయల్దేరితే జిల్లా కేంద్రం నుంచి హిందూపురం వరకు రాకపోకలు సాగించే ఉద్యోగులకు అనుకూలంగా ఉంటుంది. రైల్వే అధికారులు స్పందించి డెమూను ఉదయం సమయంలో కూడా అనంతపురం నుంచి ప్రారంభించేలా చూడాలని కోరుతున్నారు.

డెమూ చాలా ప్రయోజనకరం



అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లడానికి డెమూ రైలు చాలా ప్రయోజకరంగా ఉంది. ఉరవకొండ నుంచి బెంగళూరు వెళ్లాలని వచ్చాం. ఉరవకొండ నుంచి అనంతపురం వచ్చిన బస్సు చార్జీని పోలిస్తే.. అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లడానికే తక్కువగా ఉంది. కేవలం రూ.50తో అనంతపురం నుంచి బెంగళూరు చేరతాం.

- జయరాం, ప్రయాణికుడు

వేళలు మారిస్తే బాగుంటుంది..



ప్రస్తుతానికి అనంతపురం నుంచి బెంగళూరు వెళ్లడానికి తక్కువ ఖర్చుతో డెమూ రైలు అందుబాటులో ఉండటం చాలా ప్రయోజనకరం. మధ్యాహ్నం సమయంలో కాకుండా సమయాన్ని మార్చి ఉదయం నుంచి ప్రారంభిస్తే చాలా బాగుంటుంది.

- దొరబాబు, ప్రయాణికుడు

పంటల బీమాపై అనాసక్తి

- వ్యవసాయ శాఖ ప్రచారం చేస్తున్నా పట్టించుకోని రైతులు
- బ్యాంకులో రుణం తీసుకున్న వారికి నెలాఖరు వరకు అవకాశం





బొమ్మనహాళ్ మండలంలో సాగుచేసిన వరి పంట

బొమ్మనహాళ్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం జరిగితే బీమా రైతులకు ఆసరాగా ఉంటోంది. సాధారణంగా బ్యాంకులు, సొసైటీలు ప్రీమియం వసూలు చేసి బీమా సంస్థలకు చెల్లిస్తాయి. మిగిలిన రైతులు మాత్రం సచివాలయాలు, పోస్టాఫీసులు ద్వారా, లేదా నేరుగా ఆన్‌లైన్‌లో చెల్లించే అవకాశం ఉంది. పంటల బీమాపై వ్యవసాయ శాఖ ప్రచారం చేస్తున్నా మండలంలో బ్యాంకు రుణాలు తీసుకోని రైతులు ఆసక్తి చూపడం లేదు. ఫలితంగా పంట నష్టం జరిగితే రైతులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. బీమా చేయించుకున్నా, పంట నష్టం జరిగితే పరిహారం వస్తుందో రాదోనన్న అనుమానంతో పలువురు రైతులు నిరాసక్తిగా ఉంటున్నట్లు సమాచారం. గత ప్రభుత్వ విధానంలా కాకుండా కేంద్ర ప్రభుత్వంతో కలిసి ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (పీఎంఎఫ్‌బీవై)ను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. అమలు బాధ్యతను జిల్లాల వారీగా బీమా కంపెనీలకు అప్పగించారు. జిల్లా పరిధిలో పంటల బీమా పథకాన్ని ఏఐసీ కంపెనీ అమలు చేయనుంది.

ఎంపిక చేసిన పంటలకు బీమా

జిల్లావారీగా ఎంపిక చేసిన పంటలకే బీమా వర్తింపచేస్తున్నారు. వరి పంటకు గ్రామం యూనిట్‌గా బీమాను అమలు చేస్తారు. పంట కోత ప్రయోగాల ద్వారా లెక్కించిన వాస్తవ దిగుబడిని, గత ఏడు సంవత్సరాల ఆధారంగా లెక్కించిన సగటు దిగుబడిని పోల్చి ఏ మేరకు దిగుబడి తగ్గిందో ఆమేర పరిహారం చెల్లిస్తారు. రైతు వాటా ప్రీమియంను చెల్లించి పంటల బీమా పొందవచ్చు. ఇందుకు రైతులతో పాటు కౌలు రైతులూ అర్హులే. బ్యాంకులు, సొసైటీలు ద్వారా రుణం పొందినప్పుడు వారే బీమా ప్రీమియం వసూలు చేసి బీమా కంపెనీకి చెల్లిస్తారు. ఒకవేళ బీమా మంజూరైతే సంబంధిత రైతు రుణ ఖాతా ద్వారా చెల్లిస్తారు.

రుణం తీసుకోనివారికి ముగిసిన గడువు

బ్యాంకు, సొసైటీల్లో పంట రుణం తీసుకోని రైతులకు గ్రామ సచివాలయాలు, పోస్టాఫీసుల ద్వారా ప్రీమియం చెల్లించి, బీమా చేసుకునేందుకు అవకాశం ఉండేది. ఈ నెల 15తో వారికి ఆ గడువు ముగిసింది. పంట రునాలు తీసుకున్న వారికి మాత్రమే ఈ నెలాఖరి వరకు అవకాశం ఉంది. అలాగే వరి పంట సాగు చేస్తున్నవారికి కూడా అవకాశం ఈనెల చివరి వరకు ఉంది. అయితే రైతుల నుంచి స్పందన మాత్రం అంతంత మాత్రంగానే ఉంది.


ఏడువేల ఎకరాల్లో వరిసాగు



వరి పంట సాగు చేస్తున్న వారు బ్యాంకు, సొసైటీలల్లో రుణాలు తీసుకున్న వారికి ఈ నెల ఆఖరి వరకు బీమా చేయించుకునే అవకాశం ఉంది. మండలంలో ఇప్పటి వరకు వరి పంట ఏడు వేల ఎకరాల్లో సాగైంది. క్రాప్ బుకింగ్ 300 ఎకరాలకు చేశాం ప్రస్తుతం వర్షాలు కురుస్తుండటం, యూరియా పంపిణీలో సిబ్బంది బిజీగా ఉండటం వల్ల పంట నమోదుకు ఆటంకం కలిగింది. త్వరలోనే పంట నమోదు కార్యక్రమం మొదలు పెడతాం.

-సాయికుమార్, ఏఓ, బొమ్మనహాళ్

టమోటా కిలో రూ.40



అనంతపురం రూరల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కక్కలపల్లి టమోటా మార్కెట్‌లో గురువారం కిలో టామోటాలు గరిష్ఠంగా రూ.40తో అమ్ముడుపోయినట్లు రాప్తాడు మార్కెట్ యార్డు కార్యదర్శి రూప్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా కనిష్ఠ ధర రూ.24, సరాసరిధర రూ.32తో విక్రయా లు జరిగాయన్నారు. మార్కెట్‌కు 3,750 టన్నుల టమోటాలు వచ్చినట్లు పేర్కొన్నారు.

చీనీ టన్ను రూ.19వేలు

అనంతపురం రూరల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వ్యవసాయ మార్కెట్‌లో గురువారం సీజనల్ చీనీకాయలు టన్ను గరిష్ఠంగా రూ. 19వేలతో అమ్ముడుపోయినట్లు మార్కెట్ ఎంపిక శ్రేణికార్యదర్శి గోవిందు తెలిపారు. అలాగే కనిష్ఠంగా రూ.10వేలు, సరాసరిగా ధర రూ.14వేలు పలికాయన్నారు. మార్కెట్‌కు మొత్తంగా 841 టన్నుల చీనీకాయలు వచ్చినట్లు పేర్కొన్నారు.



డిగ్రీ పాఠ్యాంశంగా బొగ్గుల పొయ్యి



డాక్టర్ ప్రగతి

హిందూపురం/అనంతపురం టౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): హిందూపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి రచించిన కవిత 'బొగ్గుల పొయ్యి'ని ప్రభుత్వం డిగ్రీ పాఠ్యాంశంగా చేర్చింది. తూమచెర్ల రాజారాం సంపాదకీయంలో ప్రగతి రచించిన 'నీలకురింజి సముద్రం' కవిత్వ సంపుటిలోనిది ఈ కవిత. 2025-26 విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా మొదలయ్యే బీఏ, బీకాం, బీఎస్సీ, మొదటి సెమిస్టర్ జనరల్ తెలుగు సిలబస్‌లో 'బొగ్గుల పొయ్యి'ని చేర్చడం పట్ల డాక్టర్ ప్రగతి హర్షం వ్యక్తం చేశారు. ఆమె స్వగ్రామం తాడిపత్రి మండలం పులి ప్రొద్దుటూరు. రసాయన శాస్త్రంలో పీహెచ్‌డీ చేసి, అధ్యాపకురాలిగా పనిచేశారు. ప్రస్తుతం హిందూపురం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. విద్యార్థి దశ నుంచే విజ్ఞానదాయక, సామాజిక, సాహితీ అంశాల గురించి వివిధ పత్రికల్లో వ్యాసాలు రాస్తున్నారు. ఆకాశవాణి, రేడియో ద్వారా ఎన్నో ప్రసంగాలు చేశారు. 2013 నుంచి కథ, రచన మొదలగు వాటిలో మరణ వాంగ్మూలం పేరుతో ఆత్మహత్యల సాహిత్య ప్రస్థానం మొదటి కథగా ప్రచురితమైంది. ఇప్పటి వరకు 40 కథలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి. 'ప్రతి ఫెయిల్యూర్‌లో ఓ గెలిచేదారి' అనే పుస్తకాన్ని గతేడాది ప్రచురించారు. కోయిలచెట్టు, కొన్నిచీకట్లు ఓ వెలుతురు, నీలపురింజి సముద్రం తదితర కథలు ప్రచురితమయ్యాయి. ఈమె కవిత పాఠ్యాంశంలో చేర్చడానికి ఎంపిక కావడంతో అధ్యాపక బృందం.. ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

కూటమితోనే ఆరె కటికలకు గుర్తింపు



ముఖ్యమంత్రి చంద్రబాబుతో హరికృష్ణరావు

అనంతపురం క్లాక్‌టవర్/పెద్దవడుగూరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలోనే ఆరె కటికలకు గుర్తింపు లభించిందని ఆరె కటిక సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ హరికృష్ణరావు తెలిపారు. గురువారం రాజధాని అమరావతిలోని బీసీ సంక్షేమ భవన్‌లో ఆరె కటిక సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితుడైన పెద్దవడుగూరుకు చెందిన హనుమంతకారి హరికృష్ణరావు బాధ్యతలు స్వీకరించారు. అంతకు మునుపు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. తనకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆరె కటికల అభివృద్ధి, సంక్షేమకోసం అహర్నిశలు పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆరె కటిక సంఘం నాయకులు కుళ్లాయిబాబు, అశోక్ పాల్గొన్నారు.

• భక్తిపారవశ్యం

పాటలు పాడుతున్న విద్యార్థులు



పుట్టపర్తి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): సత్యసాయి బాలవికాస్ విద్యార్థులు భక్తిగీతాల ఆలాపనతో అలరింపజేశారు. ఎంబీఏ కోర్సు ప్రవేశపెట్టి 40 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా గురువారం సాయంత్రం ప్రశాంతి నిలయంలోని సాయికుల్వంత్ సభామండపంలో విద్యార్థులు భక్తిగీతాలు ఆలపించారు. గంటపాటు సత్యసాయి ప్రేమ తత్వం, ఆధ్యాత్మిక బోధనలపై కచేరి నిర్వహించారు. అనంతరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకున్నారు.

ధర్మవరంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు



పట్టుచీరలను పరిశీలిస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ధర్మవరం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు పట్టుచీరల దుకాణాల్లో హ్యాండ్‌లూమ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం తనిఖీలు చేశారు. పట్టు చీరలను పరిశీలించారు. చేనేత రకాలపై హ్యాండ్‌లూమ్ మార్క్ వేసుకోవాలన్నారు. ప్యూర్ హ్యాండ్‌లూమ్ పట్టుచీరలు మాత్రమే విక్రయించాలన్నారు. కార్యక్రమంలో రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి మంజునాథ్, జోనల్ టెక్స్‌టైల్స్ అధికారి భీమయ్య, తిరుపతికి చెందిన ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ ఐజయ్య, ఏడీఓలు సుబ్బానాయుడు, శీనానాయక్ పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

• ఎస్పీ రత్న



శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ రత్న

పుట్టపర్తిరూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వినాయక విగ్రహాల ఏర్పాటుకు ఉత్సవ కమిటీలు సంబంధిత పోలీసుస్టేషన్లలో తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్పీ రత్న గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. http//ganeshutsafw.net వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తద్వారా నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) పొందవచ్చన్నారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారి వినాయక మండపాల ప్రాంతాన్ని పరిశీలించి, క్యూఆర్ కోడ్‌తో కూడిన ఎన్ఓసీ జారీ చేస్తారని ఎస్పీ తెలియజేశారు.

నిబంధనలు ఇవీ..

- వినాయక మండపాల ఏర్పాటుకు 5, అంతకంటే ఎక్కువమంది కమిటీగా ఏర్పడి, వారి వివరాలు సంబంధిత పోలీసుస్టేషన్లలో గుర్తింపుకార్డు నకలు అందజేసి, అనుమతి తీసుకోవాలి.
- ప్రైవేటు, పంచాయతీ, మున్సిపాలిటీకి సంబందించిన స్థలాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసేవారు ముందుగా సదరు ప్రైవేటు స్థల యజమాని అనుమతి, ప్రభుత్వ స్థలమైతే పంచాయతీ, మున్సిపాలిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. చుట్టుపక్కల నివసించే వారి అనుమతి కూడా పొందాలి.
- అగ్నిమాపక, విద్యుత్‌శాఖల అనుమతులు తీసుకోవాలి. వినాయక మండపాల వద్ద ఇసుక, నీరు ఏర్పాటు చేసుకోవాలి. మండపాల్లో దీపారాధన కారణంగా అగ్నిప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కాంతివంతమైన లైట్ల వినియోగంలో షార్ట్ సర్క్యూట్ జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- వినాయక విగ్రహాల ఎత్తు, బరువు, పూజలు చేసే రోజుల సంఖ్య, నిమజ్జనం తేదీ, సమయం, మార్గం, నిమజ్జన ప్రదేశం, వాహనం వివరాలను విధిగా పోలీసుస్టేషన్ ఎస్‌హెచ్ఓకు తెలియజేయాలి.
- లౌడ్‌స్పీకర్లు, భద్రత కొరకు రాత్రిసమయాల్లో జాగ్రత్తలు, తీసుకోవాలి. వినాయక మండపాలు రోడ్లపై ఉండరాదు. రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి. పూజలు, ఊరేగింపు సమయాల్లో రెచ్చగొట్టే నినాదాలు చేయరాదు. రంగులు చల్లుకోవడం, మందుగుండు సామగ్రిని పేల్చడం, మద్యం సేవించిన వారు మత్తుపదార్థాలు తీసుకున్నవారు ఆ ప్రాంతంలో లేకుండా ఉత్సవ కమిటీ నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలి. అవాంఛనీయం ఘటనలు జరిగితే ఉత్సవకమిటీ బాధ్యత వహించాల్సి ఉంటుంది. అలాంటి అవకాశం ఉంటే వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్లలో తెలియజేయాలి.

కరువుతీరా.. కృష్ణమ్మ..

(5వ పేజీ తరువాయి)

రిజర్వాయర్లు, చెరువులకు నీరు చేరనుంది. కాలువలో నీటి ప్రవాహం పరుగులు పెడుతున్న నేపథ్యంలో సాగుపై రైతుల్లో ఆసక్తి పెరిగింది.గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం, ముందుచూపు లేమితో హంద్రీనీవా కాలువకు నిధుల్వికుండా జిల్లాలోని చెరువులు, జలాశయాలను ఎండబెట్టింది. చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ముందుచూపుతో హంద్రీనీవా కాలువ ఆధునికీకరణకు భారీగా నిధులు విడుదల చేసి, వందరోజుల ప్రణాళికతో రాత్రింబవళ్లు పనులు చేయించి, పూర్తి చేసింది. ముందస్తు నీటి విడుదలతో సాఫీగా కృష్ణమ్మ వస్తోంది. దీంతో జిల్లాలోని రిజర్వాయర్లు, చెరువులు ముందస్తుగానే జలకళ సంతరించుకుంటున్నాయి.

సాఫీగా నీటి ప్రవాహం

జీడిపల్లి జలాశయం నుంచి రెండో విడత కింద హంద్రీనీవా ప్రధాన కాలువలో నీరు వేగంగా, సాఫీగా సాగేందుకు ఆధునికీకరణ పనులు చేపట్టారు. ప్రభుత్వం వంద రోజుల ప్రణాళికతో ఒకేసారి అన్ని ప్యాకేజీల్లో రూ. రూ.936.70 కోట్ల అంచనాతో లైనింగ్ పనులు పూర్తి చేసి, చరిత్ర సృష్టించింది. కాలువలో గతంలో నెమ్మదిగా వెయ్యి క్యూసెక్కులకు మించి నీరు ప్రవహించేదికాదు. ప్రస్తుతం 2,520 క్యూసెక్కుల మేర నీరు ప్రవహించేలా లైనింగ్ వేశారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి రెండోదశ ప్రధాన కాలువ కింద ఉరవకొండ, రాప్తాడు, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల పరిధిలో ప్రధాన కాలువ ఆధునికీకరణ పనులు దాదాపుగా పూర్తి చేశారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేయడంతో కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతూ వస్తోంది. కాలువ ఆధునికీకరణతో వేగంగా కాలువలో నీరు పారుతూ జిల్లాలోని ప్రధాన రిజర్వాయర్లు గొల్లపల్లి, మారాల, చెర్లోపల్లితో పాటు 168 చెరువులను 45 రోజుల్లో నింపేలా ప్రణాళికతో హంద్రీనీవా అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఈనెల 17న జీడిపల్లి రిజర్వాయర్ నుంచి రెండోదశ ప్రధాన కాలువకు నీరు వదలితే గురువారం నాటికి పుట్టపర్తి నియోజకవర్గం దాటి పుంగనూరు ఉపకాలువలో రెండో ఎత్తిపోతల పంపులు దాటేసి చెర్లోపల్లి రిజర్వాయర్ వైపు దూసుకుపోతోంది. రిజర్వాయర్లతోపాటు చెరువులు నింపే ప్రక్రియ కొనసాగుతోంది.

పరవళ్లు తొక్కుతూ..

జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పుంగనూరు ఉపకాలువలో 800 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. బుక్కపట్నం చెరువుకు నీరు వదిలారు. అదే మండలంలోని మారాల మారాల జలాశయం సామర్థ్యం 0.483 టీఎంసీలు కాగా, వంద క్యూసెక్కులు వదులుతున్నారు. కదిరి మండలం చెర్లోపల్లి జలాశయం 1.608 టీఎంసీలు సామర్థ్యం ఉంటే 400 క్యూసెక్కులు వదిలారు. పుంగనూరు ఉపకాలువకు (పీబీసీ) ఈనెల 17న నీటిని విడుదల చేశారు. మడకశిర ఉపకాలువ గొల్లపల్లి రిజర్వాయర్ పూర్తి సామర్థ్యం 1.913 టీఎంసీలు కాగా, మరో మూడు రోజుల్లో నీటిని విడుదల చేసి పెనుకొండ, హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లో చెరువులకు వదలనున్నారు. ఉరవకొండ, రాప్తాడు, ధర్మవరం, పుట్టపర్తి, కదిరి నియోజకవర్గాల్లో వందలాది చెరువులను నింపనున్నారు. జిల్లాలో గతంలో ఎప్పుడులేనంత ముందుగా కాలువల్లో నీటి ప్రవాహంతో రిజర్వాయర్లు, చెరువులు, కుంటలు జలకళ సంతరించుకుంటున్నాయి. దీంతో రబీలో సాగు విస్తీర్ణం పెరగడంతోపాటు తాగునీటి కష్టాలకు చెక్‌పడే అవకాశం ఉంది. ఇదంతా ప్రభుత్వం ముందుచూపుతోనే సాధ్యమైందని జిల్లా ప్రజలు ఆందనం వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి ఎకరానికీ

నీరిస్తాం

ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

మారాల రిజర్వాయర్‌కు నీటి విడుదల




మారాల రాజర్వాయర్‌కు హారతి ఇస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి

బుక్కపట్నం/కొత్తచెరువు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): హంద్రీనీవా కాలువ నీటితో నియోజకవర్గంలోని రిజర్వాయర్లు, చెరువులు నింపి ప్రతి ఎకరాకు నీరిస్తామని ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డితో కలిసి బుక్కపట్నం మండలంలోని మారాల రిజర్వాయర్‌కు హంద్రీనీవా కాలువ ద్వారా ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు. మామిళ్లకుంట సమీపంలో కాలువలో కృష్ణాజలాలకు పూజ చేశారు. అనంతరం గంగమ్మకు సారె సమర్పించారు. ఆ తర్వాత మారాల రిజర్వాయర్‌లో జలహారతి ఇచ్చారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కరువు జిల్లాలోని చెరువులు, రిజర్వాయర్లన్నింటినీ నింపి ముఖ్యమంత్రి చంద్రబాబు అపర భగీరథుడిగా చరిత్రలో నిలిచిపోతారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని అన్ని చెరువులు, రిజర్వాయర్లను నింపుతామని అన్నారు. మారాల రిజర్వాయర్‌ను పూర్తిగా నింపుతామన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల హామీ మేరకు రిజర్వాయర్లు, చెరువులకు నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ రాజాస్వరూప్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ వెంకటేశ్వర శెట్టి, టీడీపీ బుక్కపట్నం కన్వీనర్ చింతా మల్లిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాధర్, సింగిల్ విండో అధ్యక్షుడు చెన్నకిష్ట, సీనియర్ నాయకుడు సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

పచ్చబొట్లు..!

• జీబీసీ కింద జోరుగా వరి నాట్లు

నారు కట్టలతో నిండిన మడులు



విడపనకల్లు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): గుంతకల్లు బ్రాంచ్ కాలువ (జీబీసీ)కింద వరి నాట్లు జోరందుకున్నాయి. గడేకల్లు, ఆర్ కొట్టాల, విడపనకల్లు, అంచనహాలు, డొనేకల్లు, కరకముక్కల, వేల్పుమడుగు, పాల్తూరు గ్రామాల్లో రైతులు వరి సాగు ప్రారంభించారు. రైతులు వివిధ ప్రాంతాల నుంచి వరి నారును కొనుగోలు చేసుకుని విడపనకల్లు మండలానికి తెచ్చుకుంటున్నారు. కొంత మంది ఎద్దులతోను, మరి కొంత మంది రైతులు ట్రాక్టర్లుతోను పాక మడక సేద్యం చేస్తున్నారు. మహిళలు జానపదగేయాలు ఆలపిస్తూ వరి నాట్లు వేస్తున్నారు. దీంతో పొలాలన్నీ లేత ఆకు పచ్చగా మారుతున్నాయి.





వరి నాట్లు వేస్తున్న మహిళలు, ఎద్దులతో పాక మడక వేస్తున్న రైతు

ఉల్లాసంగా ఉట్టికొట్టే వేడుక



వేడుకలలో భక్తజన సందోహం ఇన్‌సెట్‌లో స్వామి, అమ్మవారు

ఉరవకొండ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఆమిద్యాలలో ఉట్టికొట్టే వేడుకను గురువారం ఉత్సాహంగా నిర్వహించారు. పెన్నహోబిలం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చారు. ఉట్లమాను వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. యువకులు ఉల్లాసంగా పాల్గొన్నారు. భక్తులు ఆసక్తిగా తిలకించారు.

లీప్‌యాప్‌లోనే బదిలీ దరఖాస్తు: డీఈఓ

అనంతపురం విద్య, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): అంతర్‌జిల్లా బదిలీలకు టీచర్లు లీప్ యాప్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ ప్రసాద్‌బాబు గురువారం ఓప్రకటనలో తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వం అంతర్‌జిల్లా బదిలీలకు ఉత్తర్వులు ఇచ్చినట్లు తెలిపారు. ఆ మార్గదర్శ కాల మేరకు స్పౌజ్, మ్యూచువల్ ప్రతిపాదన కింద లీప్‌యాప్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 24వరకు బదిలీలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అప్లై చేసిన దరఖాస్తులను ఈనెల 24కి ఆయా ఎంఈఓలకు అందజేయాలన్నారు. ఎంఈఓలు ఈనెల25 లోగా వాటిని పరిశీలించి డీఈఓ కార్యాలయానికి పంపాలన్నారు. వాటిని ఈనెల 26లోగా పరిశీలించి, రాష్ట్రశాఖకు పంపుతామన్నారు. అర్హతలు, మార్గదర్శకాలను డీఈఓ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు డీఈఓ వెల్లడించారు.

బీఎస్ఎన్ఎల్ కొత్త ఆఫర్

రూ.400లకే ట్రిపుల్‌ప్లే ఫైబర్‌టీవీ బేసిక్‌ప్లాన్

అనంతపురం విద్య, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): బీఎస్ఎన్ఎల్ సంస్థ వినియోగదారులకు సరికొత్త ఆఫర్ ప్రకటించింది. కేవలం రూ.400లకే సరికొత్త ట్రిపుల్ ప్లే (ఎఫ్‌టీటీహెచ్)ఫైబర్ టీవీ బేసిక్‌ప్లాన్ ప్రవేశపెట్టినట్లు అనంతపురం బిజినెస్ టెలికాం జనరల్ మేనేజరు షేక్‌ముజిబ్‌పాషా గురువారం ఓప్రకటనలో తెలిపారు. ఈప్లాన్ ద్వారా అపరిమిత ఇంటర్నెట్, 44తెలుగు పేచానల్స్‌తోపాటు 9ఓటీటీలు కూడా పొందడానికి అవకాశం ఉందన్నారు. లోకల్ కేబుల్ ఆపరేటర్లు బీఎస్ఎన్ఎల్‌లో టిప్‌గా నమోదు చేసుకొని ఇప్పటికే ఉన్న ఏపీఎస్ఎఫ్ఎల్ కస్టమర్లను బీఎస్ఎన్ఎల్‌కు మార్చడంతోపాటు కొత్త ఫైబర్ కనెక్షన్‌లను కూడా అందించవచ్చన్నారు. ఆసక్తిగల లోకల్‌కేబుల్ ఆపరేటర్లు అనంతపురం, ధర్మవరం, పుట్టపర్తి, హిందూపురం, కదిరి, గుంతకల్లు, రాయదుర్గం, తాడిపత్రి పట్టణాలలో తమకు సమీపంలో ఉన్న బీఎస్ఎన్ఎల్ డివిజనల్ కార్యాలయం లేదా జిల్లాకేంద్రంలో ఉన్న పీజీఎం కార్యాలయంలో సంప్రదించి ఈకొత్త ప్లాన్ పొందవచ్చన్నారు. శుక్రవారం నుంచే టిప్ మేళాలు నిర్వహిస్తామన్నారు.

ముచ్చటగా ముగ్గురే



శిక్షణకు హాజరైన జడ్పీటీసీ సభ్యులు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం మహిళా ప్రజాప్రతినిధులను చైతన్యం చేసేందుకు నిర్వహిస్తున్న మార్పు ద్వారా విజేతలు కార్యక్రమానికి ఆఖరి రోజు ముగ్గురే హాజరయ్యారు. స్థానిక జడ్పీ ఆవరణలోని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రంలో మహిళా ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తొలి రోజు మంగళవారం ఇద్దరు, రెండో రోజు నలుగురు మాత్రమే హాజరయ్యారు. ఆఖరి రోజు గురువారం విడపనకల్లు ఎంపీపీ, కదిరి, గాండ్లపెంట జడ్పీటీసీ సభ్యులు హాజరయ్యారు. కొందరు జడ్పీ కార్యాలయ ఆవరణలోనే తిరుగుతున్నా.. శిక్షణకు మాత్రం హాజరు కాలేదు.

నానో ఎరువులతో మంచి ఫలితాలు

ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఉమాదేవి



మాట్లాడుతున్న ఉమాదేవి

అనంతపురం అర్బన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పంటల్లో నానో ఎరువుల వాడకంతో మంచి ఫలితాలు వస్తాయని ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఉమాదేవి సూచించారు. స్థానిక ప్రాంతీయ ఉద్యాన శిక్షణా కేంద్రంలో కోరమాండల్ కంపెనీ ఆధ్వర్యంలో ఉద్యాన అధికారులు, ఉద్యాన సహాయకులకు నానో యూరియా, డీఏపీ వాడకం ద్వారా కలిగే ఉపయోగాలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సాధారణ యూరియా, డీఏపీ పంటల వారిగా ఏఏ మోతాదులో వాడుతారో అంతకంటే తక్కువ మోతాదులో నానో యూరియా, డీఏపీ వాడినా సరిపోతుందన్నారు. నానో ఎరువులు లిక్విడ్(ద్రవ) రూపంలో ఉండటంతో తగిన మోతాదులో పంటలకు పలు దశల్లో పిచికారీ చేసుకోవాలన్నారు. నానో ఎరువుల వాడకం సులభంగా ఉండటంతోపాటు రవాణా, ఇతర ఖర్చులు తగ్గుతాయ న్నారు. కార్యక్రమంలో ఉద్యాన ఏడీ దేవానంద్, కోరమాండల్ ప్రతినిధులు గోవిందరావు, మోహబూబ్ అలీ, స్వరూప్, నాయుడు, వెంకటేష్, శివకుమార్ పాల్గొన్నారు.

రైళ్ల రద్దు

గుంతకల్లు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఆగ్నేయ రైల్వేలోని ఖరగ్‌పూర్ రైల్వే డివిజన్ షాలిమార్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న నాన్ ఇంటర్లాకింగ్ పనుల కారణంగా రెండు రైళ్లను రద్దు చేసినట్లు రైల్వే అధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. షాలిమార్-వాస్కోడిగామా (వయా గుంతకల్లు) (18047) రైలును నవంబరు నెల 17న, దీని తిరుగు ప్రయాణపు రైలు (18048)ను నవంబరు 20న రద్దు చేసినట్లు తెలిపారు. ఈ రైలును అక్టోబరు 31, నవంబరు 13, 16, 18 తేదీల్లో సంత్రగాచి-షాలిమార్ సెక్షన్‌లో పాక్షికంగా రద్దుపరచనున్నట్లు తెలిపారు.

ఈ ప్రమోషన్ మాకొద్దు

జూనియర్ అసిస్టెంట్ల గగ్గోలు

మరో ఉద్యోగోన్నతి ఆలస్యమవుతుందనే..

గ్రేడ్-3 కార్యదర్శులుగా ప్రమోషన్లకు కౌన్సెలింగ్ ప్రారంభం



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీపీఓ నాగరాజనాయుడు



డీపీఓ నాగరాజనాయుడును సన్మానిస్తున్న ఉద్యోగోన్నతి పొందిన కార్యదర్శులు

అనంతపురం న్యూటౌన్ ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): తమకు గ్రేడ్-3 కార్యదర్శిగా ప్రమోషన్ వద్దని పలువురు జూనియర్ అసిస్టెంట్లు గగ్గోలు పెడుతున్నారు. జిల్లా పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శుల ప్రమోషన్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. దీంతో దాదాపు 8 సంవత్సరాలుగా ప్రమోషన్ కోసం ఎదురు చూసిన గ్రేడ్-4 కార్యదర్శులు(జాబితాలో పేరున్న వారు) ఆనందంలో మునిగిపోయారు. అయితే నిబంధనల ప్రకారం జూనియర్ అసిస్టెంట్స్ కోటా కింద కూడా అర్హులైన సిబ్బందికి గ్రేడ్-3 ప్రమోషన్ల జాబితాలో చోటు కల్పించారు. దీంతోనే అసలైన సమస్య ఏర్పడింది. జూనియర్ అసిస్టెంట్ నుంచి సీనియర్ అసిస్టెంట్‌గా ప్రమోషన్ పొందితే తర్వాత డిప్యూటీ ఎంపీడీఓగా ఉద్యోగోన్నతి లభించే అవకాశం ఉంటుంది. అలా కాకుండా ప్రస్తుతం గ్రేడ్-3 ప్రమోషన్ తీసుకుంటే అక్కడి నుంచి గ్రేడ్-2, గ్రేడ్-1 కార్యదర్శులుగా ప్రమోషన్ పొందిన తర్వాతే డిప్యూటీ ఎంపీడీఓగా ఉద్యోగోన్నతి పొందే అవకాశం వస్తుంది. ఈలోపు చాలా మంది ఉద్యోగ విరమణ పొందే పరిస్థితి ఉంటుంది. ఈనేపథ్యంలో జూనియర్ అసిస్టెంట్ ప్యానల్ నుంచి గ్రేడ్-3 ప్రమోషన్‌కు ఏ ఒక్కరు ఇష్టంగా లేరని కౌన్సెలింగ్ వద్ద గుసగుసలు వినిపించాయి.

జాబితా తయారీ సమయంలోనే..

గ్రేడ్-3 కార్యదర్శిగా ప్రమోషన్లకు సంబంధించి సీనియార్టీ జాబితా తయారు చేసే సమయంలోనే ఈ సమస్య తలెత్తింది. దీంతో ఆసక్తి లేని వారిని జాబితా నుంచి తొలగించి, గ్రేడ్-4 కార్యదర్శుల్లో అర్హత ఉన్నవారిని చేర్చి, కలెక్టర్ ఆమోదానికి జాబితా పంపినట్లు సమాచారం. దాన్ని కలెక్టర్ తిరస్కరించడంతో జూనియర్ అసిస్టెంట్లను కూడా చేర్చి మొత్తం 49 మందితో జాబితా తయారు చేసి కలెక్టర్ ఆమోదం పొందారు. ఈక్రమంలోనే గురువారం కౌన్సెలింగ్‌కు శ్రీకారం చుట్టారు. కాగా జూనియర్ అసిస్టెంట్లు గ్రేడ్-3 కార్యదర్శులుగా ప్రమోషన్లకు ఇష్టంగా లేరన్న సమాచారాన్ని కలెక్టర్‌కు వివరించడంలో డీపీ ఓ కార్యాలయ అధికారులు విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. జూనియర్ అసిస్టెంట్లు మాత్రం గ్రేడ్-3 కార్యదర్శులుగా ప్రమోషన్ తీసుకొనే పరిస్థితులు లేవన్న చర్చ జరుగుతోంది.

డీపీఓ, ఏఓకు సన్మానం

'గత 20 ఏళ్లుగా ఉద్యోగం చేస్తున్నా ప్రమోషన్ రాకపోవడంతో ఇంక అది కలే అనుకున్నాం. కానీ ఇప్పుడు గ్రేడ్-3 పంచాయతీ కార్యదర్శులుగా ఉద్యోగోన్నతి లభిస్తుండటం సంతోషకరమని పలువురు గ్రేడ్-4 కార్యదర్శులు హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగోన్నతి ఉత్తర్వులు పొందిన తర్వాత డీపీఓ చాంబర్‌లో డీపీఓ నాగరాజనాయుడు, ఏఓ నాగరాజును శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

వడ్డీ వ్యాపారి అరెస్టు

జిల్లా నుంచి బహిష్కరిస్తాం: డీఎస్పీ



అరెస్టు వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హేమంత్‌కుమార్

ధర్మవరం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): అధిక వడ్డీ వేధింపుల కేసులో ప్రధాన నిందితుడు సాకే రాజశేఖర్ అలియాస్ ఎర్రగుంట రాజాను పోలీసులు అరెస్టు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను గురువారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ హేమంత్‌కుమార్ వెల్లడించారు. పట్టణంలోని లక్ష్మీచెన్నకేశవపురానికి చెందిన సాకే రాజశేఖర్ అలియాస్ ఎర్రగుంట రాజా వడ్డీవ్యాపారం చేస్తుంటాడు. వడ్డీ చెల్లించని వారిని తన గుంపుతో కలిసి బెదిరించడం, దాడులు చేయించడం, దౌర్జన్యంగా డబ్బు వసూలు చేయడం వంటి హింసాత్మక కార్యకలాపాలు పాల్పడుతుండేవాడు. ఈ క్రమంలో గతనెల 23న శాంతినగర్‌కు చెందిన చేనేత కార్మికుడు రమణ, ఆయన భార్య భారతి ఇంటిపై ఎర్రగుంట రాజా.. తన అనుచరులతో దాడి చేసి బాధిత కుటుంబాన్ని తీవ్రంగా బెదిరించాడు. రూ.7వేలు వసూలు చేశాడు. అప్పట్లో బాధితురాలు భారతి పిర్యాదు మేరకు ఏడుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో ఇదివరకే ఆరుగురిని అరెస్టు చేశారు. ప్రధాన నిందితుడు ఎర్రగుంట్ల రాజా పరారీలో ఉండేవాడు. గురువారం పట్టణంలోని రైల్వేస్టేషన్ ఆర్చ్ వద్ద ఉన్న అతడిని అరెస్టు చేసి, మొబైల్ ఫోన్, రూ.కోటి విలువ చేసే భూ సంబంధిత రిజిస్ట్రేషన్‌పత్రం, రూ.10లక్షల రెండు ప్రాంసరీ నోట్లు, రూ.2,700 నగదు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పట్టణంలో అధిక వడ్డీవ్యాపారం, దాడులు, బెదిరింపులు, హింసాత్మక ఘటనలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుని, రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు. పీడీయాక్ట్‌తో పాటు జిల్లా బహిష్కరణ కూడా చేస్తామని డీఎస్పీ హెచ్చరించారు. కాగా, ఎర్రగుంట రాజాపై ఇప్పటికే పలు హత్య, వడ్డీ వ్యాపార దాడుల కేసులు నమోదయ్యాయనీ, రౌడీషీట్ కూడా ఉందన్నారు. ధర్మవరం, పెనుకొండ ప్రాంతాల్లో ఆరు కేసులు నమోదయ్యాయని డీఎస్పీ వివరించారు. సమావేశంలో సీఐ రెడ్డప్ప, సిబ్బంది రాజప్ప, రవీంద్రనాయక్ పాల్గొన్నారు.

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టండి

కళ్యాణదుర్గం కేవీకే ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు



చంద్రాయుడు, కళ్యాణదుర్గం కేవీకే ప్రధాన శాస్త్రవేత్త

అనంతపురం అర్బన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): వరుస వర్షాల నేపథ్యంలో పంటలకు సోకిన పలు రకాల తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కళ్యాణదుర్గం కేవీకే ప్రధాన శాస్త్రవేత్త చంద్రాయుడు పేర్కొన్నారు. పూత, కాయదశలోని వేరుశనగ పంటలో వేరుకుళ్లు, ఆకుమచ్చ తెగులు తోపాటు ఆకులను తినే లద్దె పురుగు ఆశించిందన్నారు. వీటి నివారణకు 400 మి.లీ, హెక్సాకొనజోల్, 200 మి.లీ, థయాక్లోప్రిడ్‌ను కలిపి ఎకరాలో పిచికారి చేసుకోవాలన్నారు. కంది పంటలో వేరుకుళ్లు, పోషక లోపాల నివారణ కోసం ఎకరాకు 300 గ్రాముల సాఫ్, ఎకరాకు కేజీ మల్టీకేను పిచికారీ చేసుకోవాలన్నారు. ఆముదంలో పాముచార, ఆకుతినే లద్దెపురుగు, ఎండు తెగులు నివారణ కోసం 300 గ్రాముల సాఫ్, ఎకరాకు 80 గ్రాముల ఎమామెక్టిన్ బెంజోయేట్‌ను పిచికారీ చేయాలన్నారు. మొక్కజొన్నలో కత్తెర పురుగు, ఆకు పొడ తెగులు, పోషక లోపాల నివారణ కోసం ఎకరాకు 400 మి.లీ, హెక్సాకొనజోల్, 80 గ్రాముల ఎమాహెక్టిన్ బెంజోయేట్‌ను పిచికారీ చేయాలన్నారు. పోషకాలలోపం నివారణ కోసం ఎకరాకు కేజీ మల్టికేగానీ, ఫార్ములా-4నుగానీ పిచికారీ చేయాలన్నారు. పత్తిలో పొగాకుగానీ, ఆకు తినే లద్దె పురుగులు, రసం పీల్చే పురుగుల నివారణ కోసం ఎకరాకు 400 మి.లీ, హెక్సాకొనజోల్, 200 మి.లీ, సైనిటెరామ్‌గానీ, 200 మి.లీ, సైరోటెట్రామేట్‌నుగానీ పిచికారీ చేసుకోవాలన్నారు. టమోటాలో కాయ మచ్చ తెగులు, వేరుకుళ్లు, పొడ తెగులు, కాయ తొలుచు పురుగు నివారణ కోసం ఎకరాకు 350 మి.లీ, కోనిక, 200 మి.లీ, నొవల్యూరాన్‌ను పిచికారీ చేసుకోవాలని సూచించారు.

మాజీ సైనికుల ఫిర్యాదుల పరిష్కార వేదిక

అనంతపురం క్లాక్‌టవర్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): స్థానిక కొవ్వూర్‌నగర్‌లోని జిల్లా సైనిక సంక్షేమశాఖ కార్యాలయంలో మాజీ సైనికులు, వీరనారుల సమస్యలపై గురువారం పరిష్కారవేదిక నిర్వహించారు. ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి తిమ్మప్ప, మద్రాస్ రెజిమెంటల్ ఆర్మీ అధికారులు సుబేదార్ దొడ్ల రమేష్, హవల్దార్లు అనీష్, ప్రతాప్‌రెడ్డి అర్జీలను స్వీకరించారు. నార్పలకు చెందిన ఆర్మీ జవాన్ వెంకటసుబ్బయ్య గతేడాది డిసెంబరులో జమ్మూకాశ్మీర్‌లోని దేశ సరిహద్దుల్లో సైనిక విధులు నిర్వహిస్తూ అమరుడయ్యారనీ, మద్రాస్ రెజిమెంట్, ఆర్ఆర్ రెజిమెంట్ల నుంచి క్యాజువాలిటీ క్లాసిఫికేషన్ రికార్డులు జిల్లాకు రాలేదని జవాన్ భార్య గాండ్ల లీలావతి అర్జీ అందజేశారు. రికార్డులను త్వరలో ఇక్కడికి చేరుస్తామని మద్రాస్ రెజిమెంటల్ అధికారులు బదులిచ్చారు. మొత్తం 20 అర్జీలు రాగా.. ఇందులో అన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ఉమ్మడి జిల్లా సైనిక సంక్షేమశాఖ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ.. మాజీ సైనికులు, వీరనారులకు పారా లీగల్ శంకర్, న్యాయవాది శశికళ ఉచిత న్యాయసేవలు అందిస్తారన్నారు. మాజీ సైనికులు, వితంతువుల సమస్యలకు సంబంధించిన పార్ట్-11 ఆర్డర్, పెన్షన్ ఇతర సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సైనిక సంక్షేమశాఖ ఉద్యోగులు గిరీష్, బాబాఫకృద్దీన్, అమర్‌నాథ్ లాల్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పరిశీలన

అనంతపురం క్రైం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఈనెల 23వ తేదీన సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ గురువారం ప్రకటనలో తెలిపారు. గుంటూరు పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగాలకు తుది రాత పరీక్షల్లో ఎంపికైన పురుష, మహిళ అభ్యర్థులకు ఈనెల 23న ఉదయం 10 గంటలకు సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందన్నారు. గుంటూరు జిల్లా పోలీసు కార్యాలయం వద్ద చేపట్టే వెరిఫికేషన్‌కు అభ్యర్థులు దరకాస్తులతో జతపరిచిన అన్ని ధ్రువీకరణ పత్రాల ఒరిజినల్, గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, 4 ఫొటోలు తెసుకురావాలని సూచించారు.

బి.పెడ్ ఫలితాలు విడుదల

అనంతపురం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఆగస్టు నెలలో జరిగిన బి.పెడ్. నాలుగో సెమిస్టర్ పరీక్ష ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. వీసీ అనిత, పరీక్షల విభాగం డైరెక్టర్ శ్రీరాములు నాయక్ పరీక్ష ఫలితాలను విడుదల చేశారు. ఈ ఫలితాలు శుక్రవారం నుంచి జ్ఞానభూమి పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. మొత్తం 70మంది విద్యార్థులు పరీక్ష రాయగా 60మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. రీవాల్యుయేషన్ వ్యక్తిగత ధ్రువీకరణ కోసం దరఖాస్తు సమర్పించడానికి సెప్టెంబరు ఆరో తేదీని చివరి గడువుగా తెలిపారు.

ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ దాడులు

అనంతపురం క్రైం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని పలు ఎరువుల దుకాణాలపై విజిలెన్స్ వ్యవసాయశాఖల అధికారులు గురువారం దాడులు చేశారు. రాయదుర్గం మండలంలోని మైలార లింగేశ్వర ట్రేడర్స్, శ్రీరాఘవేంద్ర ఫర్టిలైజర్స్ దుకాణాల్లో తనిఖీలు చేశారు. స్టాక్ నిల్వల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించలేదని గుర్తించా రు. రూ.1.26 లక్షల విలువైన 4.20 మెట్రిక్కు టన్నుల ఎరువులు విక్రయించకూడదంటూ నోటీసులు జారీ చేశారు. తర్వాత బొమ్మనహాళ్ మండలంలోని దేవగిరి రైతు సేవా కేంద్రాన్ని తనిఖీ చేశారు. యూరియా పంపిణీ గురించి విచారించి, స్టాక్ నిల్వలను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి వాసుప్రకాష్, ఎస్ఐ గోపాలుడు, రాయదుర్గం ఏఎంఓ అహ్మద్‌బాషా, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మెకానిక్ దారుణహత్య



ధనుంజయ (ఫైల్)

ధర్మవరం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఎల్‌పీ సర్కిల్‌లోని రైల్వే ఫ్లైఓవర్ కింద గురువారం తెల్లవారుజామున మెకానిక్ ధనుంజయ(26)ను తలపై సిమెంటు ఇటుకతో బాది దారుణంగా హత్య చేశా రు. వన్‌టౌన్ సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టణంలోని కేతిరెడ్డికాలనీకి చెందిన ధనుంజయ మెకానిక్. అతడికి భార్య శృతి, కుమారుడు నందవర్ధన్, కుమార్తె మధుశ్రీ ఉన్నారు. కొంతకాలం క్రితం ధనుంజయతో గొడవపడి భార్య పుట్టినిల్లు బళ్లారికి వెళ్లింది. ఈ నేపథ్యంలో ధనుంజయను గుర్తుతెలియనివారు దారుణంగా హత్య చేశారు. స్థానికుల సమాచారంతో సీఐ నాగేంద్రప్రసాద్.. ఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు. ధనుంజయ తల్లి లక్ష్మీనారాయణమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు సీఐ తెలిపారు.


అర్హులకు పింఛన్లు పునరుద్ధరిస్తాం

● డీఆర్‌డీఏ పీడీ శైలజ

అనంతపురం అర్బన్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అర్హులైన దివ్యాంగులకు పింఛన్లు పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీఏ పీడీ శైలజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అనారోగ్యం, దివ్యాంగుల కేటగిరిల్లో పింఛన్లు తీసుకుంటున్నవారి అర్హతలను ఈ ఏడాది జనవరి నుంచి ప్రత్యేక వైద్య బృందాలతో రీ వెరిఫికేషన్ చేయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి దాకా నిర్వహించిన పునఃపరిశీలనలో కొందరు పింఛన్‌దారులకు వైకల్య శాతం, వ్యాధి తీవ్ర తగ్గడంతో వారి పింఛన్ కేటగిరీని మార్చినట్లు తెలిపారు. అలాగే 40 నుంచి 80 శాతం వైకల్యం ఉండి తీవ్రమైన అనారోగ్యం లేకపోయినా రూ.15వేలు పింఛన్ తీసుకుంటున్న లబ్ధిదారుల కేటగిరీని కూడా రూ.6వేల పింఛన్‌కు మార్చినట్లు తెలిపారు. 40 శాతం కంటే తక్కువ వైకల్యం ఉండటంతో పాటు 60 సంవత్సరాల వయస్సు కలిగిన వారిని వృద్ధాప్య పింఛన్ కేటగిరికి మార్చినట్లు వెల్లడించారు. 40 శాతం కంటే తక్కువ వైకల్య ఉండి, 60 సంవత్సరాల్లోపు వయస్సు కలిగిన వారికి నోటీసులు జారీ చేసి, వారి పింఛన్ల రద్దుకు ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. వీరిలో అర్హులైన దివ్యాంగులుంటే స్థానిక ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లకు తగిన డాక్యుమెంట్లతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మానసిక వైకల్యం కలిగిన 18 సంవత్సరాలవయస్సులోపు పిల్లలకు యధాతథంగా పింఛన్ ఇస్తామని తెలిపారు. నోటీసులు అందుకున్న 30 రోజుల్లోపు నేరుగా ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్లకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేయండి

● ముఖ్యమంత్రికి ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి వినతి



సీఎం చంద్రబాబుకు వినతిపత్రం ఇస్తున్న ఒంటేరు శ్రీనివాసులురెడ్డి

అనంతపురం విద్య, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): టీచర్లకు ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుచేసి ప్రమోషన్లకు ఇబ్బంది లేకుండా చూడాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయవేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులురెడ్డి ముఖ్యమంత్రిని కోరారు. రాష్ట్ర సచివాలయంలో గురువారం ఆయన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డితో కలిసి సీఎం చంద్రబాబును కలిశారు. కొన్ని సాంకేతిక కారణాలతో ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలుకాక దశాబ్దాలుగా టీచర్లకు ప్రమోషన్లు అందకుండాపోతున్నాయన్నారు. ఇతరశాఖలలో రెండు, మూడు ప్రమోషన్లు తీసుకొని రిటైర్డ్ అవుతుంటే టీచర్లు మాత్రం ప్రమోషన్ లేకుండా రిటైర్డ్ అవుతున్నారని ముఖ్యమంత్రికి వివరించారు. ఏకీకృత సర్వీస్‌రూల్స్‌ను అమలు చేసి టీచర్లకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసినటు ఒంటేరు తెలిపారు.

అమెరికా సంస్థతో ఎస్కేయూ ఎంఓయూ



ఒప్పంద పత్రాలు అందుకుంటున్న వీసీ అనిత తదితరులు

అనంతపురం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): క్వాంటం టెక్నాలజీని ముందుకు తీసుకువెళ్లేందుకు అమెరికాకు చెందిన క్విన్ఫోసిస్ సంస్థతో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. సంస్థ ప్రతినిధి డా.వల్లూరి మహేశ్వరరావు, వర్సిటీ రిజిస్ట్రార్ రమేష్ బాబు అవగాహన ఒప్పంద పత్రాలపై గురువారం యూనివర్సిటీలో సంతకాలు చేశారు. ఈసందర్భంగా వీసీ అనిత మాట్లాడుతూ ఈ భాగస్వామ్యంతో పరిశోధన, అభివృద్ధి, ఇంటర్న్‌షిప్‌లు, పారిశ్రామికత, ఆవిష్కరణ సహకారం, పరిశ్రమ-సంబంధిత పాఠ్యక్రమ అభివృద్ధి, సంయుక్త కార్యక్రమాలు వంటి విభాగాల్లో కలిసి పని చేస్తామన్నారు. అనంతరం ఇంజనీరింగ్ కళాశాల సెమినార్ హాల్లో చర్చాగోష్ఠి నిర్వహించారు. కార్యక్రమంలో రెక్టార్ వెంకటనాయుడు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ అంజనేయులు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రామచంద్ర, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డీన్ శోభలత, ఈవెంట్ కన్వీనర్ ఆచార్య రామగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన కొత్త చైర్మన్లు



గడిపూటిని ఆలింగనం చేసుకున్న మంత్రి నారా లోకేశ్



మంత్రి లోకేశ్‌కు మొక్కను అందజేస్తున్న స్వప్న

అనంతపురం క్రైం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కార్పొరేషన్ చైర్మన్ పదవులు పొందిన జిల్లాకు చెందిన గడిపూటి నారాయణస్వామి, స్వప్న వేర్వేరుగా మంత్రి నారా లోకేశ్‌ను విజయవాడలో గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్ప గుచ్ఛాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధుల కార్పొరేషన్ చైర్మన్‌గా నియమితులైన గడిపూటి నారాయణస్వామిని మంత్రి లోకేశ్ ఆలింగనం చేసుకుని అభినందించారు. అదేవిధంగా వీర శైవ లింగాయత, లింగ బలిజ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ తుల్జాపూర్ స్వప్న కూడా మంత్రి లోకేశ్‌ను కలిసి తనకు పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

న్యూస్ బాక్స్

షిర్డీ సాయినాథుడికి ప్రత్యేక పూజలు

తాడిమర్రి, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో వెలసిన షిర్డీసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం అలంకరించారు. ఆ తరువాత భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

నేడు మంత్రి సత్యకుమార్ పర్యటన

ధర్మవరం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ధర్మవరం, ముదిగుబ్బ మండలాల్లో పర్యటించనున్నట్టు బీజేపీ నియోజకవర్గ ఇన్ చార్జ్ హరీశ్‌బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 1-30గంటకు ధర్మవరం మండలంలోని కత్తేవారికొట్టాల గ్రామంలో కాటమయ్యస్వామి పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు ముదిగుబ్బ మండలం సానెవారిపల్లి హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వద్ద పూజల్లో పాల్గొంటారని తెలిపారు.

ధ్యాన కేంద్రం ప్రారంభం

ధర్మవరం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద మున్సిపల్ కాంప్లెక్స్ భవనంపై మంత్రి సత్యకుమార్ యాదవ్ సహకారంతో ఏర్పాటు చేసిన సింధూర్ నిత్యధ్యాన యోగ సాధన కేంద్రాన్ని గురువారం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ హరీశ్ బాబు ప్రారంభిం చారు. ధర్మవరం యోగా అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ఈ కేంద్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యోగా నిర్వాహకులు ఈశ్వరయ్య, సోమేశ్వరరెడ్డి, సాయి ప్రసాద్, బీ జేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేశు, టీడీపీ మాజీ జడ్పీటీసీ మేకల రామాంజినేయులు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్ర పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగించారని ఫిర్యాదు

నల్లమాడ, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగించారని స్థానిక తహసీల్దార్ రంగనాయకులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సీఐ నరేంద్ర రెడ్డి తెలిపారు. మండలంలోని వేళ్లమద్ది గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే దారికోసం సర్వేయర్లు కొలతలు వేస్తుండగా, అదే గ్రామానికి చెందిన మనోహర్, అతడి భార్య అడ్డగించి, నానా దుర్భాషలాడారన్నారు. అనంతరం వారు తహసీల్దార్ కార్యాలయానికి వచ్చి, దారికి కొలతలు వేస్తే తాము ఆత్మహత్య చేసుకుంటామంటూ తహసీల్దార్‌ను, సిబ్బందిని నానా దుర్భాషలాడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. తహసీల్దార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

స్త్రీల ఆర్థికాభివృద్ధికే మహిళా బ్యాంకు

● ఆర్డీటీ మహిళా విభాగ డైరెక్టర్ విశాలా ఫెర్రర్



సమావేశంలో మాట్లాడుతున్న విశాలా ఫెర్రర్

ధర్మవరం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా ముందుకెళ్లాలనే లక్ష్యంతో మహిళల బ్యాంకు ఏర్పాటు చేశామని ఆర్డీటీ మహిళా విభాగ డైరెక్టర్ విశాలాఫెర్రర్ పేర్కొన్నారు. పట్టణంలోని షిర్డీసాయిబాబా ఫంక్షన్‌హాల్‌లో గురువారం ఆర్డీ టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేస్తున్న శ్రీఅక్షర మహిళ బ్యాంకును ఆమె ప్రారంభించారు. 40గ్రామాల నుంచి 700మంది మహిళా సంఘాల సభ్యులు హాజరయ్యారు. విశాలఫెర్రర్ మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో మహిళగా విలువ, గౌరవం, సమానత్వం పొందడంతోపాటు ఆర్థికాభివృద్ధి సాధించి వ్యాపారవేత్తలుగా తయారుకావడమే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఈ బ్యాంకును మహిళలే నడుపుతారని, లాభనష్టాలను వారే పంచుకుంటారని తెలిపారు. ఈ గొప్ప కార్యక్రమానికి ఇది ముందడుగుగా భావిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీటీ ఆర్డీ హనుమంతప్ప, షెబ్బా, ఏటీఎల్ శ్రీనివాసులు, ఆర్డీటీ సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్ తొలగించారని ఆత్మహత్యాయత్నం

గాండ్లపెంట, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పింఛన్ తొలగించారని మండలంలోని గొడ్డివెలగల పంచాయతీలోని పల్లెవాండ్లపల్లికి చెందిన దివ్యాండుగు నాగార్జున గురువారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు బంధువులు తెలిపారు. దివ్యాంగ పింఛన్‌తో నాగార్జున జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల వెరిఫికేషన్ పేరులో తన పేరు తొలగించారని, జీవనాధారంగా ఉన్న తనకు తొలగించడం బాధకరమని ఆవేదనకు లోనయ్యాడు. ఇటీవల అధికారుల చుట్టూ తిరిగితే, అతడికి ఇంక పింఛన్ రాదని వారు చెప్పడంతో. మన స్థాపం చెందాడు. పురుగుల మందుతాగి ఆత్మహత్యాయత్నాకికి పాల్పడినట్లు బంధువులు తెలిపారు. గమనించిన కుటుంబ సభ్యు లు కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాల్యవివాహాలను అరికట్టాలి: సీఐ

నల్లమాడ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలో బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా చొరవ తీసుకుని అరికట్టా లని సీఐ నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. ఆయన గురువారం మండల కేంద్రంలోని సీఐ కార్యాలయం ఆవరణంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

యూటీఎఫ్ సీనియర్ నాయకుడి మృతి



హనుమంతరావు(ఫైల్)

ధర్మవరం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్ సీనియర్ నాయకుడు హనుమంతరావు(65) బుధవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందాడు. ఆయన ధర్మవరం డివిజన్‌లో యూటీఎఫ్ స్థాపనకు, విస్తరణకు నిరంతరం కృషిచేశారని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. ఆయన మృతి యూటీఎఫ్‌కు తీరనిలోటన్నారు. శెట్టిపి జయచంద్రారెడ్డితోపాటు నాయకులు రామకృష్ణనాయక్, ఆంజనేయులు, రామాంజినేయులు, సకల చంద్రశేఖర్, సురేశ్, రాంప్రసాద్, రమీజాబీ, హరికృష్ణ, అమర్‌నారాయణరెడ్డి, శివయ్య, వినయ్‌కుమార్, గోపాల్‌రెడ్డి గురువారం హనుమంతరావు భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సీపీఎం, సీఐటీయూ నాయకులు ఎస్‌హెచ్ బాషా, మారుతి, జేవీ రమణ, అయూబ్‌ఖాన్, ఎల్ ఆదినారాయణ, వెంకటస్వామి ఆయన భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

8 మంది మందుబాబుల అరెస్ట్

ధర్మవరం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఆయన గురువారం మండలంలోని పోతుకుంట, గొల్లపల్లి సమీపంలో మద్యం తాగుతున్న వారిని డ్రోన్ కెమెరా ద్వారా గుర్తించి దాడులు చేశారు. ఈ దాడులలో ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎవరైనా బహి రంగ ప్రదేశాల్లో మద్యం తాగి ప్రజలను ఇబ్బందులకు గురిచేసినా, అసాంఘిక కార్యక్రమాలు చేపట్టినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపుతామన్నారు. గ్రామాల పరిసర ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాతో నిఘా ఉంచామని హెచ్చరించారు. ఈ దాడులలో సిబ్బంది పాల్గొన్నారు.

వర్షానికి కారుతున్న ఎమ్మార్సీ

నంబులపూలకుంట, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణంలో ఉన్న ఎమ్మార్సీ కార్యాలయం ఇటీవల కురిసిన వర్షానికి కారుతోంది. ఈ భవనాన్ని 1999లో నిర్మించారు. ఈ కార్యాలయంలో ఇద్దరు ఎంఈఓలు, ఒక ఎంఐసీ కోఆర్డినేటర్, ఓ ఆపరేటర్, ఓ మెసెంజర్ విధులు నిర్వహిస్తుంటారు. మండల వ్యాప్తంగా 63 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు తీసుకుని జిల్లా విద్యాశాఖకు పంపేందుకు ఈ కార్యాలయం వారధిగా పనిచేస్తుంది. ఈ కార్యాలయంలోని కంప్యూటర్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థుల వివరాలు పొందు పరిచి ఉంటారు. వర్షం నీరడం వల్ల కంప్యూటర్లు దెబ్బతింటే ఉపాధ్యా యులు, విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కావున ఎమ్మార్సీ భవనం మరమ్మతులు చేయాల్సిన అసవరం ఎంతైనా ఉందని పలువురు అంటున్నారు.



నంబులపూలకుంట ఎమ్మార్సీ భవనం

← పెచ్చులూడిన పైకప్పు

ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకుందాం

● శాంతి కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కదిరి అర్బన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకుందామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో గురువారం శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అందరి సహకారంతో గణేష్ ఉత్సవాలను వైభవంగా జరుపుకుందామని పేర్కొన్నారు. అధికారులు, పోలీసుల సూచనలు, సలహాలను పాటిస్తూ, ఎలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉత్సవ కమిటీ సభ్యులు చూడాలన్నారు. ఎంతో శోభాయమానంగా జరిగే నిమజ్జనం రోజున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలన్నారు. సాయంత్రం 5 గంటల్లోగా విగ్రహాలన్నీ కోనేరు వద్దకు రావాలన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా ఉండేలా విద్యుత్ అధికారులను ఆదేశించామన్నారు. పనులు పండగలోగా పూర్తవుతాయన్నారు. నిమజ్జనం రోజు చిన్నారులు, మహిళల విషయంలో బాధ్యతగా ఉండాలన్నారు. పోలీసులు సంయమనం పాటిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా విగ్రహాలు ఊరేగింపు జరిగేలా చూడాలన్నారు. సమావేశంలో ఆర్డీఓ వీవీఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, డీఎస్పీ శివనారాయణస్వామి, సీఐలు నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, అన్నిశాఖల అధికారులు, సిబ్బంది, శాంతి కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు, జనసేన భైరవప్రసాద్, బిజెపి వేణుగోపాల్‌రెడ్డి, రమేష్, టీడీపీ బాహుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ

● ధర్మవరం: వినాయకచవితి పండుగను శాంతియుతంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని ఆర్డీఓ మహేశ్ పేర్కొన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలోని తన చాంబర్‌లో ఆయన గురువారం తహసీల్దార్, మున్సిపల్ అధికారులు, పోలీస్‌శాఖ, అగ్నిమాపక, నీటి సరఫరా శాఖల అధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. గణేశ్ ఉత్సవాల సందర్భంగా ఆయా శాఖ ల అధికారులు తమ పరిధిలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అలాగే గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధులు పండుగను పర్యావరణ హిత విగ్రహాలు, శబ్ద కాలుష్య నివారణ నిబంధనల ప్రకారం పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు.

● నల్లమాడ: మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసిన వారు, పండుగ జరిగిన మూడురోజుల్లోనే నిమజ్జనం చేయాలని సీఐ నరేంద్రరెడ్డి పేర్కొన్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో గురువారం ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. వినాయక విగ్రహాల ఏర్పాటుకు పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, వైసీపీ, సీపీఎం, సీపీఐ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

● బత్తలపల్లి : త్వరలో వినాయక చవితి పండుగ ఉన్నందున మండలంలోని అన్ని గ్రామాలపై సంబంధిత గ్రామ పోలీసులు నిఘా ఉంచాలని ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. ఆయన గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో సమావేశమయ్యారు. పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనుమతి లేకుండా వినాయక మండపాలు ఏర్పాటుచేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించాలని సూచించారు.

అనధికార లే అవుట్లను క్రమబద్ధీకరించుకోండి

● పుట్టపర్తి, అహుడా అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి

కొత్తచెరువు, ఆగస్టు21(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ వ్యాప్తంగా అనధికారికంగా వేసిన లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని పుట్టపర్తి, అహుడా అసిస్టెంట్ ప్లానింగ్ అధికారి రామకృష్ణుడు తెలిపారు. మండల కేంద్రంలోని నెహ్రూనగర్‌లో వేసిన లే అవుట్‌ను అహుడా అధికారులు, గ్రామ పంచాయతీ ఈఓ శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ అశోక్‌కుమార్‌రెడ్డితో కలిసి గురువారం పరిశీలించా రు. అనంతరం లే అవుట్లలో ఇళ్లనిర్మాణాలు చేపడుతున్న వారితో వారు మాట్లాడుతూ...ప్రభుత్వ రాయితీలతో పాటు ఈ లేఅవుట్‌కు నీటి వసతి, విద్యుత్ సౌకర్యం తదితరాలు పొందాలంటే ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. లేకపోతే ఇబ్బందులు పడతారని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అహుడా అధికారులు రేణాపతి, అనిల్‌కుమార్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాజీవితం సక్రమంగా సాగేందుకే చట్టాలు

● జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రాజశేఖర్



సదస్సులో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ

కదిరి లీగల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రజా జీవితం సక్రమంగా సాగడానికి ఎన్నో చట్టాలు ఉన్నాయని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎస్ రాజశేఖర్ పేర్కొన్నారు. మనిషిని క్రమశిక్షణలో సక్రమ మార్గంలో నడపడానికి చట్టాలు ఉపయోగపడుతాయని అన్నారు. ఆయన గురువారం స్థానిక సబ్‌జైలును సందర్శించారు. న్యాయవాదులు లోకేశ్వర్‌రెడ్డి, దశరథ్‌నాయక్, రఘునాథ్, సబ్ జైలు అధికారి ఉమామహేశ్వర నాయుడు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో డీఎల్ఎస్ఏ మాట్లాడుతూ.. చట్టాన్ని సద్వినియోగ పరుచుకుంటే ప్రశాంతంగాను, చట్టంలో ఇరుక్కుంటే కష్టాలు ఎదరవుతాయని హెచ్చరించారు. అనారోగ్యాలతో బాధపడే వారికి, వృద్ధులకు న్యాయ సహాయం ఉచితంగా అందుతుందని డీఎల్ఎస్ఏ వివరించారు.

సీఎం అభినందించారు: సామకోటి

పుట్టపర్తి రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కడపజిల్లా ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో పరిశీలికుడిగా విధులు నిర్వర్తించి, తెలుగుదేశంపార్టీ అఖండ విజయానికి కృషిచేశావని ముఖ్యమంత్రి చంద్రబాబు తనను అభినందించినట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. ముఖ్యమంత్రిని బుదవారం ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో కలసినట్లు తెలిపారు. జడ్పీటీసీ ఎన్నికల్లో బాగా పనిచేసారని సీఎం ప్రశంసించినట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల్లో కార్యకర్తలు, నాయకులతో కలసి పనిచేసి పార్టీ అఖండ విజయానికి కృషిచేయాలని సూచించినట్లు పేర్కొన్నారు.

అబాకస్ పోటీల్లో కదిరి విద్యార్థుల ప్రతిభ

కదిరి అర్బన్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): అబాకస్ పోటీల్లో కదిరి విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈనెల 16, 17 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగిన అబాకస్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు పట్టణంలోని యుసీమాస్ అబాకస్ నిర్వాహకురాలు సఫియాబాను తెలి పారు. అతిక్‌అలీ, ఫరాజ్‌అలీ, గణేష్, హర్షియా, అమన్ పాల్గొని ప్రతిభ చాటారన్నారు. వారికి గురువారం మెమెంటోలు అందించి అభినందించారు.

‘అటవీ సిబ్బందిపై దాడి అమానుషం’

కదిరి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి విధుల్లో ఉన్న అటవీ సిబ్బందిపై దాడిచేయడం అమానుషమని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కదిరి తాలూకా ఆర్గనైజింగ్ కార్యదర్శి రాయసం వరప్రసాద్, అధ్యక్షుడు ఫక్రుద్దీన్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విధుల్లో ఉన్న డిప్యూటీ ఎఫ్ఆర్ఓ రామానాయక్, అటవీ బీట్ అధికారి మోహన్‌కుమార్, గురవయ్య, కరీముల్లాపై దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మెరిట్ లిస్టు వెల్లడించకుండా ఇంటర్వ్యూలా..?

● యూటీఎఫ్ నాయకులు

కొత్తచెరువు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): సర్వ శిక్ష అభియాన్ కింద సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ ఖాళీ పోస్టులకు దరకాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ మార్కులను బహిర్గతం చేయకుండా ఎస్ఎస్ఏ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించడంలో ఆంతర్యం ఏమిటని యూటీఎఫ్ నాయకులు ప్రశ్నించారు. ఈ ఇంటర్వ్యూల నిర్వహణపై పలు అనుమానాలు ఉన్నాయని దరకాస్తు చేసుకున్న ఉపాధ్యాయులు అంటున్నారన్నారు. ఈ ఇంటర్వ్యూల్లో జరిఇగిన అవకతవకలపై విచారణ చేసి అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని యూటీఎఫ్ నాయకులు గురువారం కలెక్టరేట్‌లో జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. అర్హులకు అన్యాయం చేయాలని అధికారులు చూస్తే ఉపాధ్యాయ సంఘాలతో కలసి ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడ శెట్టిపి జయచంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. సుధాకర్, కోశాధికారి శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు నారాయణ స్వామి, లక్ష్మీనారాయణ, రామకృష్ణనాయక్, రామాంజినేయులు, జనార్దన్, రాజేష్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం అమ్మకాలు?

కొత్తచెరువు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని మైలేపల్లిలో పలు దుకాణాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు జోరుగా సాగుతున్నాయని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. మైలేపల్లి ధర్మవరం ప్రధాన రహదారి పక్కన ఉండడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. దీంతో మద్యం తాగేవారి సంఖ్యకూడా ఎక్కువే. దీంతో దుకాణాల నిర్వాహకులు మద్యం అమ్మకాలను బహిరంగంగా నిర్వహిస్తున్నారు. దీంతో కొంత మంది మద్యం సేవిస్తూ స్థానిక ప్రజలను దుర్భాషలాడుతున్నారన్నారు. ఆ దారి వెంట వెళ్లాలంటే... ఏసమయంలో ఏమి జరుగుతుందోనని భయంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. కొందరు పోలీసులు మద్యం అమ్మేవారి వద్ద నుంచి మాముళ్లు తీసుకుంటూ వారికి అండగా నిలుస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమంగా సాగుతున్న మద్యం అమ్మకాలను అరికట్టాల్సిన ఎక్సైజ్, పోలీసులు చోద్యం చూస్తున్నారని పలువురు బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మద్యం అక్రమ విక్రయాలపై చర్యలు తీసుకోవాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

నిందితుడి అరెస్ట్

కదిరి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలో పలు కేసుల్లో నిందితుడిగా ఉన్న పవన్‌కుమార్‌ను అరెస్టు చేసినట్టు పట్టణ సీఐ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. రెండురోజుల క్రితం సాయికుమార్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి, గాయపరచడమేకాకుండా, రాజీకి రాక పోతే చంపుతామని బెదిరించిన కేసులో పవన్‌కుమార్ ప్రధాన నిందితుడు. పవన్‌కుమార్‌ను బుధవారం రాత్రి మదనపల్లిలో అరెస్టు చేసినట్లు చెప్పారు. కోర్టులో హాజరు పరచగా, అతడికి రిమాండ్ విధిస్తూ, కడప సెంట్రల్‌జైలుకు తరలించారన్నారు.. ఇదే కేసులో నిందితులుగా ఉన్న సాయికుమార్, శివ, కళ్యాణ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు.

వేతనాలు పెంచండి

● అంగన్‌వాడీల వినతి

నల్లమాడ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): తమకు వేతనాలు పెంచాలని అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం తహసీల్దార్ రంగనాయకులుకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం చేరుకున్నారు. తమ వివిధ డిమాండ్లపై తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమకు 2019 నుంచి రాష్ట్రంలో వేతనాలు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా తమకు పనిభారం తగ్గించాలన్నారు. అంగన్‌వాడీలకు ఇచ్చిన సెల్‌ఫోన్లు పనిచేయడంలేదని, బాలసంజీవిని యాప్‌కు ఆ ఫోన్లు సపోర్టు చేయడం లేదన్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్న అంగన్‌వాడీలకు నెట్‌వర్క్ సమస్య తీవ్రంగా ఉందన్నారు. పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చే జీఓ విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీదేవి, మేరీసుజాత, లీలావతి, స్వర్ణలత, లక్ష్మీదేవి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.



నల్లమాడలో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

● ఓబుళదేవరచెరువు:తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్షురాలు మణిమాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన చేపట్టారు. వేతనాలు పెంచాలని, ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలనే పలు సమస్యలపై ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణుడి గ్రామోత్సవం



శ్రీకృష్ణుడి ప్రతిమను ఊరేగిస్తున్న భక్తులు

ధర్మవరం రూరల్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల పరిధిలోని తుంపర్తి గ్రామంలో శ్రీకృష్ణుడి ఊరేగింపును ఘ నంగా నిర్వహించారు. ఈ నెల 16న కృష్ణాష్టమి నుంచి పూజలందుకున్న శ్రీకృష్ణుడి ప్రతిమను గురువారం అలంకరించి గ్రామంలో ఊరేగించారు. స్థానికులే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి సేవాసమితి సభ్యులు తరలివచ్చి గ్రామోత్సవంలో భజనలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు. ఇందూ జ్ఞానవేదిక తుంపర్తి కమిటీ అధ్యక్షుడు అప్పిరెడ్డి, సభ్యులు శివారెడ్డి, ప్రతాప్, యోగా నందరెడ్డి, అశోక్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి, గోవిందు, రామ్మోహన్‌రెడ్డి, కాంతమ్మ, శ్రీలత, వరలక్ష్మి, లక్ష్మి, గ్రామస్థులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలపై పరిటాల శ్రీరామ్ దృష్టి



25వ వార్డు సచివాలయంలో అర్జీలను పరిశీలిస్తున్న శ్రీరామ్

ధర్మవరం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలో నిర్వహించిన ‘మీ సమస్య-మా బాధ్యత’ కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారం కోసం టీడీపీ నియోజకవర్గఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ గురువారం సచివాలయాల బాట పట్టారు. పట్టణంలోని 25వ వార్డులో పార్థసారథి-2, 30వ వార్డు పరిధిలోని దుర్గానగర్ సచివాలయాల వద్దకు స్వయంగా వెళ్లి సచివాలయ సిబ్బందికి అర్జీలను అందజేశారు. టీడీపీ స్థానిక నాయకులు పాల్గొన్నారు. ప్రతి అర్జీపై సచివాలయ సిబ్బందితో చర్చించి సమస్య ఎందుకు పరిష్కారం కాలేదన్న దానిపై ఆరాతీశారు. సిబ్బంది పరిధిలో చేయాల్సిన వాటిని వెంటనే పరిష్కరించేలా చూడాలన్నారు. సచివాలయ సిబ్బంది చర్యలు మొదలుపెట్టారు. అనంతరం శ్రీరామ్ మాట్లాడుతూ.. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి, దాని స్థాయిని బట్టి సంబంధిత అధికారులు, మంత్రుల వద్దకు వెళ్లి పరిష్కారం చూపుతామన్నారు. మరో వైపు దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై అర్హులెవరూ ఆందోళన వద్దన్నారు. గత వైసీపీ హయాంలో పెద్ద ఎత్తున అనర్హులకు అందాయనిని, వాటిని ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏపీసీడ్స్ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, నాయకులు సంధా రాఘవ, ఫణికుమార్, భీమనేని ప్రసాద్‌నాయుడు, మాధవరెడ్డి, శేట్ చంద్ర, పురుషోత్తంగౌడ్, చీమల రామాంజి, భాస్కర్‌చౌదరి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ధర్మవరం రూరల్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని తారక రామాపురం వద్ద ఉన్న కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం ప్రవేశాని దరఖాస్తులను ఆహ్వాని స్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి గురువారం తెలిపారు. ఇంటర్ పాసైన విద్యార్థులు కళాశాలకు వచ్చి ఈనెల 26వతేదీలోగా విద్యార్థులు ఉచితంగానే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. రిజిస్ట్రే షన్ చేసుకున్న విద్యార్థుల సర్టిఫికెట్లను ఈనెల 25 నుంచి 28వ తేదీ వరకు పరిశీలిస్తామ న్నారు. 31న సీట్లు కేటాయించి సెప్టెంబరు 1నుంచి తరగతులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఓసీ విద్యార్థులు రూ.400, బీసీలు రూ.300, ఎస్సీ, ఎస్టీలు రూ.200 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి

గాండ్లపెంట, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని ఇన్‌చార్జ్ ఎస్ఐ రవికుమార్ విద్యార్థులకు సూచించారు. ఆయన ఆధ్వర్యంలో గురువారం మండలంలోని కటారు పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. పలు యాప్‌లు, ఫేస్ బుక్, యూట్యూబ్ తదితర వాటిని చూడకూడదన్నారు. జాగ్రత్తలను వివరించారు. పాఠశాల ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా ప్రహరీ ఏర్పాటు చేస్తామని తెలిపారు.

బాస్కెట్‌బాల్‌లో మున్సిపల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ



ప్రతిభ చూపిన విద్యార్థినులు

ధర్మవరం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సుందరయ్య నగర్‌లో ఉన్న గణేశ్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న యశస్విని, అలేఖ్య రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరచినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ తెలిపారు. పిఠాపురంలో కొడిదెల వెంకట్రావ్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 14, 15, 16 తేదీల్లో నిర్వహించిన పదో రాష్ట్రస్థాయి జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలలో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు తరఫున వారు పాల్గొన్నారన్నారు. జట్టు విజయానికి కీలక పాత్ర పోషించా రని తెలిపారు. ఆ విద్యార్థులను హెచ్ఎం ఉపాధ్యాయులు నాగశేఖర్, హరికృష్ణ గురువారం పాఠశాలలో అభినందించారు.

జోనల్ స్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో

జిల్లా జట్టుకు రెండోస్థానం



రెండో స్థానం పొందిన బాలికల జట్టుతో అసోసియేషన్ ప్రతినిధులు

ధర్మవరం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): తిరుపతి నగరంలో మూడు రోజులుగా నిర్వహించిన బాస్కెట్‌బాల్ అమరావతి చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా బాలికల జట్టు ద్వితీయస్థానంలో నిలిచినట్టు ఉమ్మడి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. రాష్ట్ర క్రీడా ప్రాధికారక సంస్థ(సాప్) ఆధ్వర్యంలో జాతీ య క్రీడాదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల18, 19, 20 తేదీలలో అమరావతి చాంపియన్‌షిప్ జోనల్‌స్థాయి పోటీలు నిర్వహిం చారన్నారు. ఫైనల్స్‌లో చిత్తూరు జట్టుతో హోరాహోరీగా పోరాడి న జిల్లా బాలికల జట్టు ద్వితీయస్థానంలో నిలిచిందన్నారు. దీంతో గురువారం పట్టణంలోని బాస్కెట్‌బాల్ కోర్టులో ఆ బాలికలను శెట్టిపి జయచంద్రారెడ్డితో పాటు ధర్మవరం బాస్కెట్ బాల్ అసోసి యేషన్ ప్రతినిధులు మేడాపురం రామిరెడ్డి, వాయల్పాడు హిదయ్ తుల్లా, కోచ్ సంజయ్ అభినందించారు.

తగ్గిన కంది సాగు విస్తీర్ణం

వర్షాభావ పరిస్థితులే కారణం

మండలవ్యాప్తంగా కేవలం 14 ఎకరాల్లోనే సాగు

చిలమత్తూరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కందిసాగు విస్తీర్ణం భారీగా తగ్గింది. ఈ ఖరీఫ్‌లో కంది పంటపై రైతులు పెట్టుకున్న ఆశలు అడియాశలయ్యాయి. గత ఏడాది ఎంతో లాభదాయకంగా ఉన్న కంది పంట ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల కారణంగా సాగు తగ్గింది. ఖరీఫ్ ప్రారంభం నుంచి వర్షాలు లేకపోవడంతో వేరుశనగ, కంది పంటల సాగు పూర్తిగా తగ్గినట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. ప్రధానంగా వేరుశనగతో పాటు కంది పంట ఇటీవల రైతులు సాగు విస్తీర్ణాన్ని పెంచుకుంటూ వస్తున్నారు. ఈ తరుణంలో వర్షాలు లేకపోవడంతో ఇప్పటి వరకు మండల వ్యాప్తంగా కేవలం 14 ఎకరాల్లో మాత్రమే సాగయ్యింది. గత ఏడాది ఖరీఫ్‌లో 300 ఎకరాల వరకు సాగైంది. ప్రస్తుతం కంది పప్పు ధర మార్కెట్‌లో కిలో రూ. 185 నుంచి రూ. 165, రూ. 140 వరకు పలుకుతోంది. ఏ మాత్రం నాణ్యత లేని కందిపప్పు కిలో కనిష్ఠంగా రూ. 95గా ఉంది. అయితే ఈ ఖరీఫ్‌లో కంది పంట సాగు తగ్గుముఖం పట్టింది. గత పదిరోజులుగా వర్షాలు పడుతున్నా ఇప్పుడు కంది విత్తుకుంటే పెద్దగా పంట దిగుబడులు రావని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొంటున్నారు. దీంతో రైతులు కూడా కందిపంట సాగుపై పెద్దగా ఆశక్తి చూపడంలేదు.



వేరుశనగలో అంతర పంటగా సాగైన కంది (ఫైల్)

నేడు సినీనటుడు మంచు మనోజ్ రాక

మడకశిర టౌన్/అగళి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మడకశిరకు సినీనటుడు మంచుమనోజ్ దంపతులు రానున్నట్లు పట్టణ అధ్యక్షులు నాగరాజు తెలిపారు. మంచుమనోజ్ గురువారం ఉదయం 11 గంటలకు మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామితో కలిసి 12 గంటలకు అమరాపురం మండలం హేమావతి హెంజేరు సిద్ధేశ్వరస్వామి దేవాలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకొంటారు. ప్రత్యేక పూజల అనంతరం తిరిగి మధ్యాహ్నం 2 గంటలకు మడకశిరకు చేరుకొంటారు. 3 గంటలకు నుంచి 5 గంటల వరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉండనున్నారు. సాయంత్రం 5 గంటలకు మడకశిర నుంచి బయలు దేరి బెంగళూరు వెళ్లడం జరుగుతుందని నాగరాజు వెల్లడించారు. మంచుమనోజ్ అభిమానులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.

మెలకువలు పాటిస్తే మంచి దిగుబడులు

పట్టు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త రమ్య



రైతులకు అవగాహన కల్పిస్తున్న సెరికల్చర్ డిప్యూటీ డైరెక్టర్

హిందూపురం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మల్బరీ సాగులో మెలకువలు పాటిస్తే దిగుబడులు సాధించవచ్చని అనంతపురం ప్రాంతీయ పట్టుపరిశోధనకేంద్రం శాస్త్రవేత్త రమ్య అన్నారు. బుధవారం పట్టుగూళ్ల మార్కెట్ ఆవరణలో నా పట్టు- నా అభిమానం అనే కార్యక్రమంలో భాగంగా మల్బరీ రైతులకు శిక్షణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా శాస్త్రవేత్తలు రమ్య, డీడీ ఉమామహేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూసార పరీక్షలు నిర్వహించాలని మొక్కల మధ్య దూరం ఉండేలా చూడాలన్నారు. నాణ్యత, అధిక దిగుబడి కోసం రైతులు ప్రయత్నించాలన్నారు. పురుగుల మందు జోలికి వెళ్లకూడదని తెగుళ్ల, వ్యాధుల నుంచి రక్షణ పొందాలంటే వేపనూనె ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ మురళి, సిరికల్చర్ అధికారి హంపయ్య, శరత్‌చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'అంగన్‌వాడీలుగా గుర్తించండి'



వినతిపత్రం అందిస్తున్న అంగన్‌వాడీ యూనియన్ నాయకులు

పెనుకొండ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పెనుకొండ ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేస్తున్న మినీ అంగన్‌వాడీ వర్కర్లను అందరినీ అంగన్‌వాడీలుగా గుర్తించాలని అంగన్‌వాడీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ప్రాజెక్ట్ కార్యదర్శి బావమ్మ, మాబున్నిసా, సావిత్రి, శ్యామల ఆధ్వర్యంలో మినీ అంగన్‌వాడీ వర్కర్లు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలోని 1800మంది మినీ సెంటర్ అంగన్‌వాడీలను మెయిన్ అంగన్‌వాడీలుగా గుర్తించాలని కోరారు. పనిచేయని ఫోన్లను వెనక్కు ఇచ్చామని, వాటి స్థానంలో కొత్త ఫోన్‌లు ఇచ్చేవరకు మ్యాన్యువల్‌గానే పనిచేస్తామన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీడీపీఓ ధనలక్ష్మికి అందజేశారు.

అర్హులకు న్యాయం చేయండి

రాజకీయ పార్టీ ఐక్యవేదిక నాయకులు



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హిందూపురం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పింఛన్ల పునఃపరిశీలనలో కొంతమంది అర్హులకు పింఛన్లు రద్దయ్యాయి. అలాంటివారికి న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యాలయంవద్ద రాజకీయ పార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాలుగైదురోజులుగా దివ్యాంగుల పింఛన్లు రీసర్వే పేరుతో అర్హత ఉన్నవారికి నోటీసులు ఇస్తున్నారని, దీనివల్ల వారు ఆందోళన చెందుతున్నారన్నారు. వారికి పింఛన్లు కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ శ్యామ్‌కిరణ్, శ్రీనివాసులు, అమానుల్లా, రవికుమార్, హరికుమార్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పెన్షన్

అగళి, (ఆంధ్రజ్యోతి): అర్హత ఉండి పెన్షన్ రాని దివ్యాంగులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పెన్షన్ వచ్చేలా చూస్తామని జడ్పీటీసీ ఉమేష్ పేర్కొన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ సమక్షంలో దివ్యాంగులతో మాట్లాడుతూ అర్హత ఉండి పెన్షన్ రానివారు ఉంటే ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండల వ్యాప్తంగా మధుడిలో ముగ్గురు , ఇనగలూరు 15, అల్లికెర 6, రావుడి 21, అగళి 14, బ్యాడిగిఎర 11, ఇరిగేపల్లి 5, ఆర్లీపల్లి 8, కోడిపల్లి 7, నరసంబుదిలో ఎనిమిది మంది పెన్షన్లు రద్దయ్యాయని, సెప్టెంబరులో పెన్షన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ క్రాప్ నమోదు చేసుకోండి

రొద్దం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలంలో సాగుచేసిన పంట పొలాలను రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి రాజేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కంది, మొక్కజొన్న, పత్తి తదితర పంటలు సాగుచేసిన రైతులు ఆయా గ్రామాల సచివాలయాల పరిధిలోని రైతు సేవాకేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించాలన్నారు. రైతుల ఆధార్, ఫోన్‌నంబరు, పట్టాదారు పాసుపుస్తకం ప్రతులను అందజేయాలన్నారు. భవిష్యత్తులో ఈక్రాప్ నమోదుచేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

పావగడ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. నమ్మ ఆరోగ్య క్లినిక్ ఆసుపత్రి ఆవరణంలో హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో శిబిరం ఉంటుందని సంస్థ అధ్యక్షుడు మనం శశికిరణ్, డాక్టర్ భరత్‌సింహ తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు వైద్యశిబిరం ఉంటుందన్నారు.

రాష్ట్రస్థాయి టోర్నీకి ఎంపిక



గెలుపొందిన జట్టుతో ఉపాధ్యాయులు

రొళ్ల, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం విద్యార్థులు రాష్ట్రస్థాయి టోర్నీకి ఎంపికయ్యారు. అనంతపురంలోని పీటీసీలో స్కూల్ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ యాక్టివిటీస్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నీలో విద్యార్థులు ప్రతిభకనబరిచారు. విజేత జట్టుగా అవతరించారు. గెలుపొందిన ఈ జట్టు రాష్ట్రస్థాయి టోర్నీలో పాల్గొంటుందని రాష్ట్ర అధ్యక్షుడు రామక్రిష్ణ, జిల్లా అధ్యక్షుడు రామాంజినేయులు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ మైలారప్ప, ఎస్ఎంసీ చైర్మన్ సుమజగన్నాథ్, ఉపాధ్యాయులు అభినందించారు.

మట్టి వినాయకుల వినియోగంపై నేడు ర్యాలీ

పెనుకొండ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మట్టి వినాయకుల వినియోగంపై కలిగే ఉపయోగాల గురించి ప్రజలకు, విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో స్థానిక షిర్డీసాయి గ్లోబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చైర్‌పర్సన్ శిల్ప తెలిపారు. శుక్రవారం ఉదయం వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులతో స్థానిక జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ ప్రారంభమై పట్టణంలో ప్రధాన కూడళ్ల ద్వారా గ్లోబుల్‌ట్రస్ట్ కార్యాలయానికి చేరుకుంటుందన్నారు. అనంతరం మట్టి వినాయకులు వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. అక్కడే విద్యార్థులకు భోజన వసతి కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

నేడు కృష్ణాష్టమి వేడుకలు



ఆలయ నిర్మాణ ప్రదేశంలో సమావేశమైన కమిటీ సభ్యులు

సోమందేపల్లి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని నక్కలగుట్ట కాలనీ వద్ద వేణుమాధవ యాదవవెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు అధ్యక్షులు మహేష్ యాదవ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం నూతన ఆలయ నిర్మాణానికి మంత్రి సవిత భూమిపూజ చేస్తారన్నారు. సాయంత్రం శ్రీకృష్ణుని ఉత్సవ విగ్రహ ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ బీకే పార్థసారథి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ హాజరవుతారన్నారు. భక్తులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరించిన నూతన కమిటీ సభ్యులు

గోరంట్ల, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని మార్కెట్‌యార్డులో ఏఎంసీ నూతన కార్యవర్గ సభ్యులు కార్యదర్శి కిషోర్‌కుమార్ సమక్షంలో చైర్‌పర్సన్ శైలజా, వైస్‌చైర్మన్ తిరుపాల్, సభ్యులు దేవాంగం శ్రీనివాసులు, రవీంద్రానాయక్, బోయ రామాంజనమ్మ, సుధాకర్‌రెడ్డి, రత్నమ్మ, సత్యనారాయణ, ఆదినారాయణ, హరిజన తిప్పన్న, అమరనాథ్, కళావతి, నరేష్, గోపాల్, అమ్మజాన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు వారిని సన్మానించారు.

యాప్‌ల భారం తగ్గించండి

నిరసనలో అంగన్‌వాడీ కార్యకర్తలు

చిలమత్తూరు, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పాత మొబైల్ ఫోన్లలో కొత్త యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకోవడం కష్టంగా ఉందని, వెంటనే యాప్‌ల పనిభారం తగ్గించాలని అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. పాత మొబైల్ కావడంతో ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త యాప్‌లు అందులో ఇన్‌స్టాల్ కావడం లేదన్నారు. దీంతో రోజు వారి కార్యక్రమాలను అప్‌లోడ్ చేయడం కష్టంగా మారిందన్నారు. ప్రభుత్వం యాప్‌ల నుంచి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసనలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్, అంగన్‌వాడీ ప్రాజెక్టు ప్రధాన కార్యదర్శి శోభారాణి, పద్మావతి, రామతులసీ, సునీత, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

అగళి, (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు దర్నా చేపట్టారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ర్యాలీగా నిర్వహించి బస్టాండు ఆవరణంలో మానవహారంగా ఏర్పడి నినాదాలు చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి తహసీల్దార్ సుబ్బరావుకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అగళి, ఇనగలూరు క్లస్టర్లు వెంకమ్మ, సుశీలమ్మ, మండల అధ్యక్షురాలు ముత్తేపల్లి గీతాబాయి పాల్గొన్నారు.



చిలమత్తూరులో నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రశంసాపత్రాలు అందజేత



ప్రశంసాపత్రం, ల్యాప్‌టాప్ బ్యాగ్ అందజేస్తున్న ఎంఈఓలు

పరిగి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పరిగి మండలం శీగుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పొగాకు, మాదకద్రవ్యాల వాడకానికి వ్యతిరేకంగా చేపట్టిన చైతన్య చేపచైతన్య ఛ్రవఐచైకార్యక్రమంలో భాగంగా అధికంగా సంతకాలు సేకరించిన ముగ్గురు విద్యార్థులకు ఎంఈఓ లక్ష్మీదేవి ప్రశంసాపత్రం, ల్యాప్‌టాప్‌బ్యాగును అందించారు. గురువారం మండల విద్యాశాఖాధి కార్యాలయంలో పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 శేషాచలం, ఉపాధ్యాయులు చలపతి, సుధాకర్ రెడ్డి, నాగరాజు, ప్రవీణ్, విశ్వనాథ్, గోపాల్ తదితరులు ఉన్నారు.

గెలుపు ఓటములను సమానంగా స్వీకరించండి

మున్సిపల్ అధ్యక్షుడు సుదేష్‌బాబు

పావగడ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని మున్సిపల్ అధ్యక్షుడు సుదేష్‌బాబు సూచించారు. గురువారం స్థానిక అంబేడ్కర్ స్టేడియంలో జూనియర్‌కళాశాల, అటల్‌బిహారీ వాజ్‌పేయి కళాశాలల నుంచి రెండు రోజుల తాలూకా స్థాయి ఆటలపోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుదేష్‌బాబు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ప్రతి మనిషికీ గుర్తు చేస్తుందని, ఓటమి మాత్రం జీవితంలో అనేక పాఠాలు నేర్పుతుందన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది రిజ్వానుల్లా, మున్సిపల్ మాజీ అధ్యక్షులు వేలు, కళాశాల డైరెక్టర్ నాగార్జునరెడ్డి, తుమ్మల డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న సుదేష్‌బాబు

కార్యకర్త మృతికి నివాళి

రొద్దం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): కుర్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త జయరామప్ప (55) అనారోగ్యంతో మృతిచెందగా ఎంపీ పార్థసారథి అల్లుడు శశిభూషణ్ నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట హిందూపురం పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సుబ్బరత్నమ్మ, అధికార ప్రతినిధి నరసింహులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా మాజీ జడ్పీటీసీ చిన్నప్పయ్య, సింగిల్‌విండో అధ్యక్షులు నీరుగంటి వీరాంజనేయులు, సిద్దన్న, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ తిరుపాల్‌నాయుడు నివాళులు అర్పించారు.

'గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహిద్దాం'



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రమేష్

హిందూపురం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ఈ యేడాది గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహిద్దామని మున్సిపల్ చైర్మన్ రమేష్ పేర్కొన్నారు. గురువారం వినాయక విగ్రహ ఉత్సవ కమిటీసభ్యులతో చైర్మన్ తన చాంబర్‌లో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 27 నుంచి 7 రోజులపాటు వినాయక మండపాలవద్ద విగ్రహ కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలని నిమజ్జనం రోజున ప్రశాంతంగా జరిగేలా అందరూ సహకరించాలన్నారు.

విద్యార్థులకు డైరీలు పంపిణీ

పెనుకొండ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సెంట్రల్ జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు ఎస్ఆర్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్, మంత్రి సవిత తరపున విద్యార్థులకు డైరీలను పంపిణీ చేశారు. గురువారం స్థానిక పాఠశాలలో హెచ్ఎం జ్యోతిర్లత ఆధ్వర్యంలో నాయకులు, చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కన్వీనర్ శ్రీరాములు, రమణమ్మ, చంద్రకాంతమ్మ, డాక్టర్ రామాంజినేయులు, త్రివేంద్ర, సాయిప్రసాద్, రామలింగ, సమీ, షౌకత్, బీజేపీ రామక్రిష్ణ, రామాంజినేయులు, జనసేన షబరీష్, శ్రీదేవి, బాబా, ప్రభంజన్‌కుమార్ పాల్గొన్నారు.



డైరీల పంపిణీలో పాల్గొన్న నాయకులు, ట్రస్టు సభ్యులు

సమస్యలు పరిష్కరించండి: ఏపీటీఎఫ్



సభ్యత్వ నమోదు చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

రొద్దం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన విధంగానే ఉద్యోగులకు ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్ కోరారు. గురువారం మండల పరిధిలోని జిల్లాపరిషత్, ప్రాథమిక పాఠశాలలో ఏపీటీఎఫ్ శాఖ తరుపున సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. మూల్యాంకన విధానాన్ని గతంలోమాదిరి సరళతరం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కోడూరు శ్రీనివాసులు, రాష్ట్రకౌన్సిలర్ మల్లికార్జున, మండల శాఖ అధ్యక్షులు ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, రమేష్‌బాబు, శ్రీనివాసులు, నరసింహులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా కమిటీ ఎంపిక



యూటీఎఫ్ మండల కార్యవర్గం

రొళ్ల, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): యూటీఎఫ్ మండలస్థాయి కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శి సుధాకర్, గౌరవాధ్యక్షులు భూతన్న ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు. గౌరవాధ్యక్షులుగా నాగరాజు, అధ్యక్షులుగా శ్రీకాంత్, సహాధ్యక్షులుగా ఉషారాణి, చిన్నిక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి అనీల్‌కుమార్, కోశాధికారిగా అనీల్‌కుమార్, కమిటీ సభ్యులుగా ముస్కాన్‌వలి, నాగరూపకళ, శ్యాంప్రసాద్, కార్యదర్శులు భాగ్యలక్ష్మీ, నగేష్, కోమల, జిల్లా కౌన్సిలర్లుగా మహేష్, జయరాం, పవన్, రవికుమార్‌లను ఎన్నుకున్నారు.

ద్విచక్రవాహనం ఢీకొని మృతి



మృతిచెందిన మోసాపత్ర్

పరిగి, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మోదా గేటు సమీపంలోని అమరావతి లేఅవుట్ వద్ద బుధవారం రాత్రి ద్విచక్రవాహనం ఢీకొని మోసాపత్ర్(45) మృతిచెందినట్లు ఏఎస్ఐ బాలరాజు తెలిపారు. ఒరిస్సా రాష్ట్రానికి మోసాపత్ర్ ఒక పరిశ్రమలు కూలి పనిచేసేవాడు. బుధవారం రాత్రి మోసాపత్ర్, అతడి స్నేహితుడు అశోక్‌కుమార్ మోదాగేటులో కూరగాయలు కొనుగోలుచేసి వెళ్తుండగా కర్ణాటక రాష్ట్రం మిద్దెపల్లి నుంచి ద్విచక్రవాహనదారుడు జావిద్ వెనుక నుంచి మోసాప్రత్‌ను ఢీకొన్నాడు. దీంతో తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో హిందూపురం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. స్నేహితుడు అశోక్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

ఉరివేసుకుని ఆత్మహత్య

అమరాపురం, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో బాధపడుతూ ఉడికి కిష్టప్ప (59) గురువారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ రామాంజినేయులు తెలిపారు. మండల పరిధిలోని నాగోనపల్లి గ్రామానికి చెందిన ఉడికి కిష్టప్ప 15ఏళ్లుగా వెన్నెముక నొప్పితో బాధపడుతుండేవాడు. అనేక ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించుకున్నా ప్రయోజనం లేకపోవడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య సన్నీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన

మడకశిర టౌన్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని చైతన్యమహిళ మండలి సమాఖ్య కార్యాలయంలో పరిశ్రమల ఏర్పాటుపై జిల్లా పరిశ్రమల కేంద్రం విస్తరణ అధికారి సంజీవ్‌రాజు అవగాహన కల్పించారు. పరిశ్రమలు ఏర్పాటు చేయాలన్న ఆసక్తి ఉన్నవారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలను వివరించారు. కార్యక్రమంలో ఏపీఎం నాగమణి, పరిశ్రమల అధికారి ఓబులేశు, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

హిందూపురం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): పట్టణం ఏఐవైఎఫ్ నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి కమల్‌బాషా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులుగా జిలాన్‌బాష, కార్యదర్శిగా నూర్‌మహ్మద్, సహాయ కార్యదర్శిగా ఫైరోజ్, ఉపాధ్యక్షులుగా జిలాన్‌ఖాన్, కోశాధికారిగా జిక్రియను ఎన్నుకున్నారు. కార్మిక, విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తామని నూతన కమిటీ పేర్కొంది.